



గ్రామస్తులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది




రాజధానిలో తొలి దశ సీడ్ యాక్సిస్ రోడ్డు

సీడ్ టూ మంగళగిరి పాత హైవే

- 750 మీటర్లు.. రూ.61.67 కోట్లు వ్యయం
- రాజధానికి కనెక్టివిటీలు పెంచడమే లక్ష్యం

మంగళగిరి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి నుంచి అన్నీ ప్రాంతాలకు కనెక్టివిటీలను పెంచాలని ప్రభుత్వం భావిస్తుంది. ఈ క్రమంలో రాజధాని అమరావతిని మంగళగిరి పాత హైవేతో అనేకచోట్ల కలిపేలా కూడా కొత్తకొత్త మార్గాలను అన్వేషిస్తుంది. తాజాగా సీడ్ యాక్సిస్ రోడ్డును మంగళగిరి పాతహైవేకు అనుసంధానించేలా 750 మీటర్లతో మరో కొత్త రూటును ఏర్పాటు చేయాలని అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిర్ణయించింది. సీడ్‌యాక్సిస్ రోడ్డు రాజధానిలోని దొండపాడు నుంచి మొదలై తాడేపల్లి మణిపాల్ ఆస్పత్రి వద్ద 16 వ నెంబరు జాతీయరహదారితో కలిసేలా ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. అయితే 2019 నాటికి దానిని దొండపాడు నుంచి వెంకటపాలెం వరకు మాత్రమే నిర్మించారు. భూసేకరణ సమస్య, తదుపరి వచ్చిన వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో ఆ రోడ్డు అంతటితో ఆగిపోయింది. 2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సీడ్ యాక్సిస్ రోడ్డును మూడు దశల నిర్మాణంగా మార్చింది. ఇప్పటికే పూర్తయిన 14 కిలోమీటర్ల రోడ్డును తొలిదశగా భావించి అక్కడి నుంచి పీడబ్ల్యూడీ వర్క్‌షాపు వరకు ఉన్న నాలుగు కిలోమీటర్ల దూరాన్ని రెండో దశగా పరిగణించింది. మూడో దశలో పీడబ్ల్యూడీ వర్క్‌షాపు నుంచి మణిపాల్ ఆస్పత్రి వరకు నిర్మాణం చేసి దానిని 16వ నెంబరు జాతీయరహదారితో అనుసంధానం చేయాలని నిర్ణయించారు. మణిపాల్ ఆస్పత్రి వద్ద ట్రంపెట్ జంక్షన్ ఏర్పాటవుతోంది. అయితే కొండవీటివాగు ఎత్తిపోతలకు ఎగువన ఉన్న వాటర్‌ట్యాంకు నుంచి ఉండవల్లి ప్ర్యూకాబ్రిడ్జి వరకు సుమారు 750 మీటర్ల పొడవునా ఓ కొత్త ఫ్లైఓవర్‌ను నిర్మించడం ద్వారా సీడ్ యాక్సిస్ రోడ్డును మంగళగిరి పాత హైవేకు అనుసంధానించేలా ఏడీసీఎల్ మరో కొత్త రహదారిని నిర్మించనుంది. ఇందుకు రూ.61.67 కోట్లను ఖర్చు చేయనుంది. ఈ మేరకు తాజాగా టెండర్లను కూడా ఆహ్వానించింది. ఈ నెలాఖరులోగా కాంట్రాక్టు ఏజెన్సీని కూడా ఫైనల్ చేసే అవకాశం ఉంది. టెండరును ఖరారు చేసినప్పటి నుంచి ఆరు మాసాల్లోగా దీనిని పూర్తి చేయాలని టెండరు షెడ్యూల్‌లో నిబంధనను విధించారు. ఈ కొత్త రహదారిలో కొండవీటివాగు, కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వపై బ్రిడ్జిలను నిర్మించడమే కీలకంగా ఉంది. ఈ కొత్త రహదారి నిర్మాణంతో సీడ్ యాక్సిస్ రోడ్డు నుంచి అటు ప్రకాశం బ్యారేజి వైపునకు సునాయాసంగా రాకపోకలను సాగించగలిగే వెసులుబాటు కలుగుతుంది. అలాగే మంగళగిరి పాత హైవే వైపునకు ఈ కొత్త మార్గంతోపాటు ఉండవల్లి నుంచి కూడా పాతరూటులో చేరుకునే అవకాశం కలుగుతుంది.



మంగళగిరి పాతహైవే వైపునకు చీలుతున్నట్టున్న కొత్త ఫ్లైఓవర్ తాలూకు డిజైనింగ్ మ్యాపు

పండగే.. పండగ

- మారిన శ్లాబులతో ధరాభారం నుంచి ఉపశమనం
- ఎలక్ట్రానిక్ వస్తువులు, వాహనాల ధరలు భారీగా తగ్గుదల
- పండుగ ఆఫర్లు, డిస్కౌంట్లతో కొనుగోలు దారులకు కంపెనీల వల
- భారీ స్థాయిలో దసరా, దీపావళి కొనుగోళ్లు ఉంటాయని వ్యాపారుల అంచనా



దసరా.. దీపావళి... చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా అన్ని వర్గాలు పండుగ సంబరాల్లో మునిగితేలతాయి. అయితే ఈ సారి వ్యాపారవేత్తలు కూడా ఆనందంగా పండగ కోసం ఎదురుచూస్తున్నారు. ప్రధాని మోదీ ప్రజలపై జీఎస్టీ భారం తగ్గిస్తూ గత నెలలో ప్రకటించగా అది ఈ నెల దసరా నవరాత్రుల ఆరంభం నుంచి అమల్లోకి రానున్నది. దీంతో వివిధ వస్తువుల ధరలు భారీగా తగ్గను న్నాయి. సాధారణంగా సామాన్యుల నుంచి మధ్య వర్గాలు ఎక్కువగా దసరా, దీపావళి పండగల సంద ర్భంగా భారీగా కొనుగోళ్లు చేస్తుం టారు. ఇదే సమయంలో జీఎస్టీ శ్లాబుల మార్పు కూడా ఈ పం డుగల సమయాల్లో ఉండటం తో వివిధ కంపెనీల నిర్వాహ కులతో పాటు ఈ- కామర్స్ వెబ్‌సైట్లు పండగ ఆఫర్లు, రాయితీలు అంటూ విని యోగదారులను ఆకర్షించేందుకు సిద్ధమయ్యాయి. దీంతో అటు ధరలు తగ్గి తమకు భారం తగ్గనున్నదని వినియోగదారులు.. ఇటు భారీ కొనుగోళ్లతో ఆదాయాలు పొందవచ్చని వ్యాపారులు దసరా పండగ కోసం ఎదురుచూస్తున్నారు. మొత్తం మీద దసరా నవరాత్రుల నుంచి కొనుగోళ్ల సందడికి వినియోగదారులు, వ్యాపారులు సిద్ధమవుతున్నారు.



జీఎస్టీ తగ్గింపుతో కొనుగోళ్ల సందడి

గుంటూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం వస్తు సేవల పన్ను(జీఎస్టీ) టారీఫ్‌ల్లో మార్పులతో ధరలు భారీగా తగ్గనున్నాయి. భారీగా తగ్గిన జీఎస్టీ పన్నులు అమల్లోకి వచ్చే ఈ నెల 22 నుంచి ఈ తగ్గింపులు అమల్లోకి రానుండటంతో కొనుగోలుదారుల్లో దసరా పండగ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ ధరల తగ్గుదలతో పాటు దసరా, దీపావళి పండగ అమ్మకాల సందర్భంగా వచ్చే భారీ రాయితీలు కూడా వినియోగదారులను ఊరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో చిన్న, సన్న కారు మొదలు మధ్య తరగతి వర్గం వరకూ అందరూ పండగ అమ్మకాల కోసం ఎదురు చూస్తున్నారు. వచ్చే నెలలో ప్రజలకు అత్యంత ప్రీతి పాత్రమైన దసరా, దీపావళి పండగలు ఉన్నాయి. ఈ పండగల సందర్భంగా (మిగతా 8వ పేజీలో)



తురకపాలెంలో ఎన్‌సీడీసీ పర్యటన

- కొనసాగుతున్న వైద్య సహాయ కార్యక్రమాలు
- గ్రామంలో ఐసీఎంఆర్ బృందం పర్యటన వాయిదా

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): అంతుచిక్కని మరణాలతో రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన గుంటూరు రూరల్ మండలం తురకపాలెం గ్రామంలో వైద్య శిబిరాలతో పాటు సహాయ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. రక్త నమూనా పరీక్షల లో అసాధారణ ఫలితాలు వచ్చిన వారికి సంబంధిత విభాగ వైద్య నిపుణుల ఆధ్వర్యంలో చికిత్స అందిస్తు న్నారు. నేషనల్ సెంటర్ ఫర్ డీసీజ్ కంట్రోల్ బోర్డు(ఎన్‌సీడీసీ) జాయింట్ డైరెక్టర్ డాక్టర్ హేమలత, సభ్యుడు డాక్టర్ ప్రవీణ్ మంగళవారం గ్రామాన్ని సందర్శించారు. గ్రామస్థుల ఆరోగ్య పరిస్థితులను సమీక్షించారు. గ్రామస్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. అనంతరం జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ఐదుగురిని పరామర్శించి, వారికి అందిస్తున్న సేవలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పూర్తి నివేదిక అందగానే వివరాలు చెబుతామని డాక్టర్ హేమలత తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న వైద్య సేవలుపై వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే మంగళవారం జరగాల్సిన ఐసీఎంఆర్ బృందం పర్యటన వాయిదా పడింది. మెలియోయిడోసిస్ జ్వరాలు ధ్రువీకరించిన ఇద్దరు, అనుమానిత లక్షణాలు ఉన్న ఐదుగురికి ఆరోగ్యం స్థిరంగా ఉందని గ్రామంలో వైద్య శిబిరాలను పర్యవేక్షిస్తున్న డాక్టర్ సిరి మంగళవారం తెలిపారు. ఇప్పటివరకు 415 మంది నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షలకు పంపామని చెప్పారు. పారిశుధ్య విభాగంలో 21 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. ఆర్‌డబ్ల్యూస్ ఆధ్వర్యంలో తాగునీటిని అందజేశామన్నారు.



గ్రామస్థులకు భోజనం అందజేస్తున్న ప్రభుత్వ సిబ్బంది

గోల్డ్ క్లస్టర్‌కు భూ సమీకరణ

- యజమానులు భాగస్వాములు అయ్యేలా ఎంజీసీ స్కీమ్
- 78.01 ఎకరాల సేకరణకు విధివిధానాల జారీ

గుంటూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి నియోజకవర్గం ఆత్మకూరులో ఏర్పాటు చేయబోయే గోల్డ్ క్లస్టర్‌కు భూములను సేకరించేందుకు మంగళగిరి గోల్డ్ క్లస్టర్ ల్యాండ్ పూలింగ్ స్కీమ్ (ఎంజీసీఎల్‌పీఎస్)ని ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. మంత్రివర్గం ఆమోదించిన మేరకు 78.01 ఎకరాల్లో ఈ గోల్డ్‌క్లస్టర్ ఏర్పాటు కానుంది. ఇందుకోసం భూములను వాటి యజమానుల నుంచి సమీకరించేందుకు మున్సిపల్ పరిపాలన శాఖ(సీఆర్‌డీఏ) జీవో 175 తీసుకొచ్చింది. దీని ప్రకారం ఎక్కడైతే భూమిని తీసుకొంటారో అక్కడే అభివృద్ధి చేసిన భూమిని యజమానులకు తిరిగి ఇస్తారు. దీని వల్ల గోల్డ్ క్లస్టర్ అభివృద్ధిలో భూ యజమానులు కూడా భాగస్వాములు అవుతారని ప్రభుత్వం పేర్కొంటున్నది. గోల్డ్ క్లస్టర్ అభివృద్ధి ద్వారా మంగళగిరిలో ఇంటిగ్రేటెడ్, రిటైల్ జోన్ ఏర్పాటు అవుతుంది. ఇందులో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు, గోల్డ్ అండ్ డైమండ్ జ్యూయలరీ ఉత్పత్తులతో విలాసవంతమైన మెగా మాల్, ఉత్పాదక హబ్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, నివాస, వాణిజ్య సదుపాయాలను కల్పిస్తారు. 100 బిలియన్ డాలర్ల ఎకానమిని జ్యూయలరీ మార్కెట్ సాధించడం లక్ష్యంగా పెట్టుకొన్నది. గోల్డ్ క్లస్టర్ ఏర్పా టుకు ప్రభుత్వ భూములు అందుబాటులో లేవు. ఈ నేపథ్యంలో ల్యాండ్ పూలింగ్ స్కీమ్‌ని అమలు చేసి భూములను సమీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాంపిటెంట్ అథారిటీగా తెనాలి సబ్ కలెక్టర్‌ని నియమించింది. అప్పిలేట్ అథారిటీగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వ్యవహరిస్తారు. భూయజమానులు ఎవరైనా కుటుంబ సభ్యుల మధ్యన లీగల్ పార్టీషన్ చేసు కోదలిస్తే అది ఎల్‌పీవోసీ జారీ కావడానికి ముందే చేసుకోవాల్సి ఉంటుంది. వాటికి రిజిస్ట్రేషన్ ఫీజుని కూడా మినహాయిస్తారు. 30 రోజుల్లోనే ముసాయిదా ఎల్‌పీఎస్ జారీ అవుతుంది. లేఅవుట్‌లో 30 శాతం భూమి రోడ్లు, ఇతర అవసరాలకు, 10 శాతం పార్కులు, ఓపెన్ స్పేస్‌లకు, 5 శాతం సామాజిక అవసరాలకు రిజర్వు చేస్తారు.



మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు కోసం ఎంపిక చేసిన స్థలమిదే

యజమానులకు లబ్ధి ఇలా..

- అసైన్‌మెంట్ భూములకు సంబంధించి ఒరిజినల్ అసైనీస్/లీగల్ హెయిర్‌ల ఎకరం భూమికి 550 చదరపు గజాల నివాస భూమిని తిరిగి ఇస్తారు.
- 0.99 ఎకరాల నుంచి 0.50 ఎకరాల లోపు ఉన్న భూమికి 380 చదరపు గజాలు.
- 0.49 నుంచి 0.25 ఎకరాల లోపు ఉంటే 280 చదరపు గజాలు
- 0.24 ఎకరాల కంటే తక్కువ ఉంటే 180 చదరపు గజాల నివాస భూమిని రిటర్నబుల్ ప్లాట్‌గా ఇస్తారు.
- యాక్టు 9/77 ఉల్లంఘన(పీవోటీ) కేసుల విషయంలో పైన పేర్కొన్న విస్తీర్ణాలకు వరుసగా 450, 330, 230, 150 చదరపు గజాల నివాస ప్లాట్లను తిరిగి ఇస్తారు.

నాలా రద్దు.. అమల్లోకి

- ఇక పారిశ్రామిక అభివృద్ధి పరుగులు
- హర్షం వ్యక్తం చేస్తోన్న పెట్టుబడిదారులు
- పాత దరఖాస్తులకు యథావిధిగా వసూలు
- గతంలో 9 శాతం.. ఆ తర్వాత 3.. ఇప్పుడు సున్నా

గుంటూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నాన్-అగ్రికల్చరల్ ల్యాండ్స్ అసెస్‌మెంట్ యాక్టు(ఎన్‌ఏఎల్‌ఏ)ని ప్రభుత్వం రద్దు చేసింది. ఈ ఏడాది మే నెలలో కలెక్టర్ల సదస్సు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాలా చట్టం రద్దుని ప్రకటించారు. ఆ తర్వాత మంత్రివర్గం ఆమోదం పొంది గవర్నర్ సంతకంతో తాజాగా నాలా చట్టం రద్దు అమల్లోకి వచ్చింది. ఇప్పటికే ఈ విషయాన్ని సబ్ కలెక్టర్లు, ఆర్డీవోలకు తెలియజేశారు. ఇకపై వ్యవసాయేతర భూములకు ఎలాంటి ఫీజులు కట్టించుకోవద్దని ఆదేశాలు జారీ చేశారు. చట్టం అమల్లోకి రాక ముందు వచ్చిన దరఖాస్తులను మాత్రం పాత నాలా చట్టం ప్రకారమే నిర్ణీత ఫీజులు చెల్లించుకుని పరిష్కరించాలని ప్రభుత్వం ఆదేశించింది. వ్యవసాయ అవసరాలకు వినియోగించని భూములపై పన్ను విధించేందుకు 1963వ సంవత్సరంలోనే నాలా చట్టాన్ని ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది. 2006లో ఒక దఫా ఈ చట్టాన్ని మార్చారు. మొదట్లో భూముల మార్కెట్ విలువపై 9 శాతం నాలా చార్జీలను వసూలు చేసేవారు. ఆ తర్వాత దీనిని మూడు శాతానికి తగ్గించారు. ఎవరైనా వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాలకు వినియోగించదలిస్తే తొలుత నాలా చార్జీలు చెల్లించి ఆ తర్వాతనే దరఖాస్తు చేసుకోవాలి. ఇది ఒక విధంగా పారిశ్రామిక అభివృద్ధికి ప్రతిబంధకంగా మారింది. ఈ విషయం సీఎం చంద్రబాబు దృష్టికి వెళ్లడంతో ఆయన అధికారులతో చర్చించారు. నాలా చట్టం రద్దు వల్ల ఫీజుల రూపంలో ప్రభుత్వం ఆదాయం కోల్పోవాల్సి ఉంటుంది. అయినా అమరావతి రాజధాని పరిసర ప్రాంతాలు, ఇతర నియోజకవర్గాల్లో పారిశ్రామిక అభివృద్ధి జరిగే అవకాశం ఉండటంతో నాలా చట్టాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయిం తీసుకుంది. కాగా చాలామంది పాత దరఖాస్తులు కూడా కొత్త చట్టం కిందకు వస్తాయని అపోహకు గురౌతున్నారు. అయితే నాలా రద్దు చట్టంలో పెండింగ్ దరఖాస్తుల విషయాన్ని పొందుపరిచారు. పాత దరఖాస్తులను ఇంతకు ముందు ఉన్న చట్టం ప్రకారమే పరిష్కరించాలని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొన్నది. అనధికార లేఅవుట్ల విషయంలో ఫీజులు మాత్రమే వసూలు చేయాలని, జరిమానాలు, వడ్డీలు విధించొద్దన్న నిబంధన పొందుపరిచింది. నాలా రద్దు చట్టంపై త్వరలోనే రెవెన్యూ అధికారులు మండలాల వారీగా సదస్సులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తారు. నాలా ఫీజు రద్దుపై పెట్టుబడిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ భూమి కబ్జా

- రూ.కోట్లు భూములను కాజేసేందుకు ప్రయత్నం

తాడికొండ, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): లాం గ్రామంలో భూములు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇదే అదునుగా అక్రమార్కులు రూ.కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు సిద్ధమయ్యారు. లాం గ్రామ రెవెన్యూ పరిధిలో అత్యధికంగా ప్రభుత్వ భూములు ఉన్నాయి. లాం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి 75 సెంట్ల భూమిని ఆన్‌లైన్‌లో తన పేరు మీద ఎక్కించుకునేందుకు రెవెన్యూ సిబ్బందితో మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. గోరంట్లకు చెందిన మరో ఇద్దరు రియల్ వ్యాపారులు సర్వే నెంబరు మార్చి ప్రభుత్వ స్థలాలను విక్రయించారు. లాం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వారు విక్రయించిన భూమి తనదంటూ అడ్డం తిరిగాడు. కాగా రియల్ వ్యాపారులు ప్రభుత్వ స్థలాన్ని బాగు చేయించి సిమెంట్ స్థంబాలు వేసేందుకు సిద్ధపడ్డారు. విషయం తెలిసిన లాం వ్యక్తి వారిని అడ్డుకున్నారు.

నా దృష్టికి రాలేదు

లాంలో ప్రభుత్వ భూమి ఆక్రమణలు నా దృష్టికి రాలేదు. ప్రభుత్వ భూమి ఆక్రమణలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. వీఆర్‌వోల ద్వార విచారణ చేపట్టి ప్రభుత్వ భూమిని కబ్జాకు ప్రయత్నం చేసే వారిపై చర్యలు తీసుకుంటాం.

- మెహర్‌కుమార్, తహసీల్దార్ తాడికొండ




లాంలో చదును చేసిన డొంక పోరంబోకు భూమి

చెత్త ఇస్తే .. సరుకులు ఇస్తారు
- ఉమ్మడి జిల్లాలోని ఎనిమిది మండలాలకు స్వచ్ఛ రథాలు
- ప్రతి రెండు రోజులకు ఒక గ్రామం వెళ్లేలా ప్రణాళిక
8

రేపటి నుంచి అండర్ - 19 జిల్లా జట్ల ఎంపిక
ముగ్గురిని రక్షించబోయి విద్యార్థి మృతి
6

ప్రకాశం బ్యారేజి వద్ద పెరిగిన వరద ఉధృతి

● దిగువకు 87,150 క్యూసెక్కులు
● డెల్టా కాలువలకు 16,557 క్యూసెక్కులు


ప్రకాశం బ్యారేజి దిగువకు విడుదల అవుతున్న కృష్ణానది వరదనీరు

తాడేపల్లి టౌన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉధృతి పెరిగింది. ఎగువన వున్న పులిచింతల ప్రాజెక్టుతోపాటు బ్యారే జి ఎగువన ఉన్న కీసర, మున్నేరు, వెలగలేరు తదితర ప్రధాన వాగుల నుంచి 1,03,707 క్యూసెక్కుల వరదనీరు మంగళవారం ఇన్‌ఫ్లోగా నమోదు అవుతున్నట్టు ఇరిగేషన్‌శాఖ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటిమట్టం నమోదు అవుతుండగా దిగువకు 87,150 క్యూసెక్కుల నీటిని దిగు వకు విడుదల చేస్తున్నారు. తూర్పు డెల్టా కాలువకు 10,276 క్యూసె క్కులు, పశ్చిమ డెల్టాకు 6,034 క్యూసెక్కులు, గుంటూరు ఛానల్ కాలువకు 247 క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నారు.

2 క్రస్ట్‌గేట్ల ద్వారా సాగర్ నీటి విడుదల

విజయపురిసౌత్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి వరద నీరు వచ్చి చేరుతుండడంతో ప్రాజెక్ట్ అధికారులు 2 క్రస్ట్‌గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం నీటిమట్టం మంగళవారం నాటికి 589.10 అడుగులు ఉంది. ఇది 309.35 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9700 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 9349 క్యూసెక్కులు, 2 క్రస్ట్‌గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 16,012 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 32,277 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2400, ఎల్ఎల్‌సీ ద్వారా 300 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 70,038 క్యూసెక్కుల నీటి ని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి ఇన్‌ఫ్లో వాటర్‌గా 70,038 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : పులిచింతల ప్రాజెక్టులో మంగళ వారం 43.35 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 43,114 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ప్రాజెక్టు వద్ద పవర్ జనరేషన్ ద్వారా 16,600, లీకుల ద్వారా నాలుగు వందలు, ఒక గేటు ద్వారా 23,985 క్యూసెక్కులు నీరు మొత్తం 40,985 క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నారు.

పశ్చిమడెల్టాకు 7004 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల,సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి పశ్చిమడెల్టాకు 7004 క్యూసెక్కునీరు మంగళవారం విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం బ్యారేజి వద్ద 12.0 అడుగుల నీటిమట్టం ఉండగా దిగువకు 57,150 క్యూసెక్కులనీరు విడుదల చేస్తున్నారు. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్‌ఛానల్‌కు 200 క్యూసెక్కుల నీరు రేపల్లెకాల్వకు 2024 క్యూసెక్కులనీరు, తూర్పుకాల్వకు 761 క్యూసెక్కులనీరు పశ్చిమకాల్వకు 268 క్యూసెక్కులనీరు, నిజాంపట్నం కాల్వకు 498 క్యూసెక్కులనీరు, కొమ్మమూరుకాల్వకు 3420 క్యూసెక్కులనీరు విడుదల చేస్తున్నారు.

దుగ్గిరాల యార్డులో పసుపు ధరలు

దుగ్గిరాల, సెప్టెంబరు (ఆంధ్రజ్యోతి): స్థానిక పసుపుమార్కెట్ యార్డులో మంగళవారం జరిగిన వేలంలో 375 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు, క్వింటాల్‌కు కనిష్ట దర రూ.10,000, గరిష్టధర రూ.10,250, మోడల్‌ధర రూ.10,150 పలికాయి.కాయ క్వింటాల్‌కు కనిష్టధర రూ.10,000, గరిష్టధర రూ.10,150, మోడల్‌ధర రూ.10,150 పలికాయి.

డాక్టర్ జగదీష్ రెడ్డికి గోల్డ్ మెడల్

● గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదగా ప్రదానం


గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదగా గోల్డ్ మెడల్ అందుకుంటున్న డాక్టర్ జగదీష్ రెడ్డి

గుంటూరు కార్పొరేషన్,సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నిర్వహించిన ఏపీ సూపర్ స్పెషాలిటీ న్యూరో సర్జరీ పరీక్షల్లో గుంటూరుకు చెందిన డాక్టర్ ఉయ్యూరు జగదీష్‌రెడ్డి గోల్డ్ మెడల్ సాధించారు. మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ 27వ స్నాతకోత్సవంలో డాక్టర్ జగదీష్ రెడ్డి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ప్రొఫెసర్ ఎంఆర్‌సీ నాయుడు గోల్డ్ మెడల్, ప్రశంసాపత్రం అందుకున్నారు. జగదీష్ రెడ్డి ప్రస్తుతం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో న్యూరో సర్జరీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.

రేపటి నుంచి అండర్ - 19 జిల్లా జట్ల ఎంపిక

సత్తెనపల్లి రూరల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : అండర్-19 స్కూల్ గేమ్స్ మొదటి దశ జిల్లా జట్ల ఎంపికల తేదీలను కార్యదర్శి జీ నరసింహారావు మంగళవారం తెలిపారు. జట్ల ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారులు జనవరి 1, 2007 తరువాత జన్మించిన వారై ఉండాలన్నారు. ఈ నెల 11న జడ్పీ హైస్కూల్ తూములూరులో సైక్లింగ్ జట్ల ఎంపికలు, 12న నరసరావుపేటలోని సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాలలో ఆర్చరీ, 14న వెనిగండ్ల జడ్పీ హైస్కూల్‌లో మల్లఖంబ్, 15న నందిగామ జడ్పీ హైస్కూల్‌లో పుట్‌బాల్, సెపక్ తక్రా, చిలకలూరిపేట ఏఎంజీ కళాశాలలో జూడో, గట్కా, కళరియపట్టు, బీఆర్ స్టేడియంలో కురాష్, 16న గుంటూరులోని బీఆర్ స్టేడియంలో ఉషు, స్కాష్, రేవేంద్రపాడు జడ్పీ హైస్కూల్‌లో వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, 17న నరసరావుపేటలోని సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాలలో రైఫిల్ షూటింగ్, బాక్సింగ్, చెస్, 18న గుంటూరు బీఆర్ స్టేడియంలో జిమ్నాస్టిక్, తైక్వాండో, 19న చిలకలూరిపేట ఏఎంజీ కళాశాలలో నెట్‌బాల్, గుంటూరు బీఆర్ స్టేడియంలో టంగ్టా మార్షల్ ఆర్ట్స్, స్కేటింగ్ జట్ల ఎంపికలు జరుగుతాయని నరసింహారావు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంలో ప్రతీ కార్యకర్త శిక్షకుడిగా తయారవ్వాలి

ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయకుమార్



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న విజయకుమార్, వేదికపై సీఈఓ రామారావు

గుంటూరు సిటీ, సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): జాతీయ ప్రకృతి వ్యవసాయం మిషన్ పథకం ద్వారా అమలవుతున్న ప్రకృతి వ్యవసాయంలో పనిచేసే ప్రతి కార్యకర్త మంచి శిక్షకుడిగా తయారవ్వాలని రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్‌చైర్మన్ విజయకుమార్ ఆకాంక్షించారు. మంగళవారం గుంటూరు రెవెన్యూ కల్యాణ మండపంలో జరిగిన రెండో రోజు రాష్ట్రస్థాయి శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కొత్త ఐసీఆర్‌పీలకు ప్రతి మూడు నెలలకోసారి శిక్షణలు అందించి వారి సామర్థ్యాలను పెంపొందించాలన్నారు. శిక్షణ కార్యక్రమాల్లో రైతులతో పాటు మహిళా సంఘ సభ్యులు కూడా పాల్గొనాలని కోరారు. రైతులు ఏకపంటకు బదులుగా పలుపంటల విధానాన్ని అవలంబించాలని, ప్రతి రైతు పీఎండీఎస్, ఆర్డీఎస్ విధానాలను అమలు చేయాలని, వచ్చే ఆరు నెలల్లో ప్రతి క్యాడర్ ఒక మోడల్ మేకర్‌గా మారాలని ఆయన సూచించారు. ప్రతి మండలంలో 20 ఆదర్శ క్షేత్రాలను గుర్తించి, కొత్త మోడల్స్‌ను రైతులకు పరిచయం చేయాలని, జిల్లా మోడల్ మేకర్ ట్రైనర్స్, మెంటర్స్ రైతు శాస్త్రవేత్తలు క్రమం తప్పకుండా సీఆర్పీల క్షేత్రాలను సందర్శించాలని సూచించారు. '365 రోజులు పంటలతో పచ్చదనం ఉంచితే ప్రపంచానికే మేలు జరుగుతుంది' అని ఆయన పేర్కొన్నారు. 2027 నాటికి 2 లక్షల ఏ-గ్రేడ్ మోడల్ రైతులను తయారు చేయడమే లక్ష్యమని, ఇప్పటికే అనేక దేశాలు ప్రకృతి వ్యవసాయం వెనుక ఉన్న శాస్త్రాన్ని అంగీకరిస్తున్నాయని ఆయన అన్నారు. అనంతరం రైతు సాధికార సంస్థ సీఈఓ రామారావు మాట్లాడుతూ ప్రతి రైతు మోడల్ మేకర్‌గా మారాలని, కొత్తగా ఎంపికైన ఐసీఆర్‌పీల సామర్థ్యాలను పెంపొందించడంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నీరజ, సీనియర్ సలహాదారులు రాయుడు, మురళి, థీమాటిక్ లీడ్స్, అన్ని జిల్లాల ప్రాజెక్ట్ మేనేజర్లు, అదనపు ప్రాజెక్ట్ మేనేజర్లు పాల్గొన్నారు.

బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు


సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు

మంగళగిరి సిటీ, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): గత ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం వెనుకబడిన తరగతులైన బీసీలకు ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు డిమాండ్ చేశారు. మంగళగిరిలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో బీసీ నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ ఎస్టీల మాదిరిగా బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తెస్తామని కూటమి ప్రభుత్వం వాగ్దానం చేసి, ఏడాదిన్నర గడుస్తున్నా నేటి వరకు ఆ ఊసెత్తడం లేదని విమర్శించారు. ఏప్రిల్‌తో స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగుస్తుండడంతో మూడు నెలల ముందే ఎన్నికలు నిర్వహిస్తామని ఎన్నికల కమిషన్ చెబుతుందని, కానీ రాష్ట్రంలో నేటికీ కులగణనను సమగ్రంగా నిర్వహించకుండా స్థానిక ప్రాదేశిక నియోజకవర్గాల విభజన పూర్తి చేయకుండా బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను ఎలా అమలు జరుపుతారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల జనాభా దామాషా మేరకు బీసీ సబ్‌ప్లాన్ రూపొందించి, బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, అమరావతిలో మహాత్మా జ్యోతిబా పూలే-సావిత్రిబాయి పూలే స్మృతి వనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీల ప్రధాన డిమాండ్లపై ఈ నెల 12న అన్ని జిల్లాల్లో ర్యాలీగా కలెక్టరేట్లకు వెళ్లి వినతిపత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్, నేతలు టీ శ్రీనివాసరావు, బత్తుల అనిల్, మద్దినేని శ్రీనివాసరావు, అన్నం శివరామవయ్య, బత్తుల వెంకటేశ్వరరావు, అన్నం పిన్నారావు, వీసం నాగేశ్వరరావు, కృష్ణమూర్తి, రఘునాథబాబు, రాధాకృష్ణ, హేమంత్‌కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తుదిదశకు బీపీసీఎల్ పైపులైన్ భూసేకరణ

భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ ఎం శ్రీదేవి


నకరికల్లులో మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ ఎం శ్రీదేవి

నకరికల్లు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కృష్ణపట్నం నుంచి హైదరాబాద్ వరకు నిర్మించనున్న బీపీసీఎల్ పైపులైన్ల ప్రాజెక్టుకు భూసేకరణ ప్రక్రియ తుది దశకు చేరుకుందని భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ ఎం శ్రీదేవి తెలిపారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. చల్లగుండ్ల గ్రామంలో కొందరు రైతులు భూసేకరణ విషయంలో పరిహారం పెంచే విషయమై కొన్ని అభ్యంతరాలను వ్యక్తం చేయగా పరిష్కారానికి తగు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం రైతులకు ఆమోద యోగ్యమైన పరిహారం అందించే విధంగా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. 308 కిలోమీటర్ల మేర ఈ పైపులైన్ నిర్మాణం జరగనున్నట్టు తెలిపారు. పలుమార్లు రైతులతో సమావేశాలు నిర్వహించి మెరుగైన పరిహారం ఇచ్చేవిధంగా నిర్ణయం తీసుకొని పనులు చేపట్టినట్టు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పరిధిలో భూసేకరణ ప్రక్రియ దాదాపుగా పూర్తయిందన్నారు. పైపులైన్ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఆమెతో పాటు తహసీల్దార్ కే పుల్లారావు, బీపీసీఎల్ ఏఈ పవన్, సర్వేయర్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

చేనేత రక్షణకు రేపటి నుంచి అధ్యయన యాత్ర

మంగళగిరి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా చేనేత అధ్యయన యాత్ర నిర్వహిస్తున్నట్టు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు తెలిపారు. మంగళగిరిలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చేనేత సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన రిబేటు, యార్న్ సబ్సిడీ, త్రిఫ్ట్ ఫండ్, పావలా వడ్డీ, మార్కెటింగ్ ఇన్సెంటివ్ బకాయిలు కలిపి మొత్తం రూ.127.87 కోట్లు వున్నాయని తెలిపారు. బకాయిలను తక్షణమే విడుదల చేసి సహకార సంఘా లను, చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరారు. చేనేత సహకార సం ఘాలకు పాలకవర్గ ఎన్నికలు జరపాలని, మగ్గం వున్న ప్రతి కార్మికుడి కుటుంబానికి నేతన్న భరోసా పథకం వర్తింపజేయాలని, చేనేత రిజ ర్వేషన్ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, పవర్‌లూమ్స్‌పై ని యంత్రణ విధించాలని, చేనేతపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులు ప్రధానంగా ఎదుర్కొంటున్న 24 సమస్యలపై జాబితాను సిద్ధం చేసినట్టు తెలిపారు. చేనేత అధ్యయన యాత్రను ఈ నెల 11వ తేదీన కృష్ణా జిల్లా పెడనలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ ప్రారంభిస్తారని చెప్పారు. చేనేత కార్మికులు, మాస్టర్ వీవర్లు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరు పతయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్‌రావు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి బత్తూరి మోహనరావు, జిల్లా అధ్యక్షుడు గజవల్లి వెంకటకృష్ణ, నియోజకవర్గ అధ్యక్షుడు బత్తుల గిరి, నేతలు బొడ్డు ఉమామహేశ్వరరావు, బండి నాగేంద్రరావు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు


గ్రామ కార్యదర్శులకు శిక్షణ తరగతుల్లో మాట్లాడు తున్న సీఈఓ జ్యోతిబసు పిలుపు

గ్రామాల అభివృద్ధికి కృషి చేయండి

సీఈఓ జ్యోతిబసు పిలుపు

గుంటూరు సిటీ, సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధికి ఒక ప్రణాళికను రూపొందించుకొని అభివృద్ధి చేయాలని జిల్లా పరిషత్ సీఈవో వీర్ల జ్యోతిబసు అన్నారు. జిల్లా పరిషత్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన గ్రామ కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లా డుతూ ప్రభుత్వం ఇచ్చే నిధులతో పాటు గ్రామాల్లో సొంతంగా నిధులు చేకూ ర్చుకునే విధానాన్ని పాటించాలన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. అదేవిధంగా పన్నులు వసూలు విషయంలో జాగ్రత్త వహించాలని తెలిపారు. వసూళ్లలో కొన్ని గ్రామాలు వెనకబడ్డాయని వాటిని సరిచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాలకు చెందిన గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

కళా ఉత్సవాలను విజయవంతం చేయాలి

● ఆహ్వాన పత్రాలు ఆవిష్కరించిన గుంటూరు, పల్నాడు డీఈవోలు


ఆహ్వాన పత్రాలు ఆవిష్కరిస్తున్న గుంటూరు డీఈవో సీవీ రేణుక, నోడల్ అధికారి విమలకుమారి, ఉర్దూ డీఐ కాసిం తదితరులు

గుంటూరు (విద్య) సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఈనెల 11, 12 తేదీల్లో బోయపాలెంలోని డైట్ కళాశాలలో జరిగే కళా ఉత్సవాలను జయప్రదం చేయాలని గుంటూరు, పల్నాడు డీఈవోలు సీవీ రేణుక, ఎల్ చంద్రకళ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఆహ్వాన పత్రాలను గుంటూరు డీఈఓ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి డాక్టర్ ఎన్ విమల కుమారి కార్యక్రమం గురించి డీఈఓలకు వివరించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 9, 10, 11, 12 తరగతుల విద్యార్థులు పోటీలకు అర్హులని తెలిపారు. గెలుపొందిన వారికి బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ అందించడం జరుగుతుందని వివరించారు. రెండు రోజులపాటు భోజన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. జిల్లాలోని ఉప విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల్ని సమన్వయం చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా చూడాలని సూచించారు కార్యక్రమంలో ఉర్దూ డీఐ ఎస్‌కేఎండీ కాసిం పాల్గొన్నారు.

ముగ్గురిని రక్షించబోయి విద్యార్థి మృతి


మృతుడు సాయి (ఫైల్‌ఫొటో)

బాపట్లరూరల్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల సూర్యలంక సముద్రతీరంలో అలల తాకిడికి కొట్టుకుపోతున్న ముగ్గురు యువకులను రక్షించబోయి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే హైదరాబాద్ నుంచి సూర్యలంక తీరంలో స్నానాలు ఆచరించటానికి వచ్చిన ముగ్గురు వ్యక్తులు అలల ఉధృతి తట్టుకోలేక సముద్రంలోనికి వెళుతున్న క్రమంలో ఆపక్కనే స్నానం చేస్తున్న నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి సాయి అనే వ్యక్తి ఆ ముగ్గుర్ని రక్షించబోయి తన ప్రాణాలకు ముప్పు తెచ్చుకున్నాడు. డ్రోన్ కెమెరాలతో గమనించిన పోలీసులు, గజఈతగాళ్ళు తీరంలోకి కొట్టుకుపోతున్న ఆ ముగ్గుర్ని రక్షించగా క్రింది భాగంలో ఉన్న సాయి కనిపించకపోవటంతో గాలింపు చర్యలు చేపట్టారు. కొద్దిసేపటి సాయి మృతదేహం బయటకు రావటంతో తోటిస్నేహితులు, తీరంలోని పర్యాటకులలో విషాదఛాయలు అలుముకున్నాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సాయి వివరాలు సేకరించగా విజయవాడ పట్టణానికి చెందిన సాయి (23) నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం బీటెక్ విద్యను అభ్యసిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. తీరంలో స్నానాలు ఆచరించేవారు పటిష్టభద్రతను పాటిస్తూ పోలీసులు, గజఈతగాళ్ళు చూచించిన స్థాయిలో మాత్రమే స్నానాలు ఆచరించాలని పోలీసులు తెలిపారు.

బిల్లులు లేకుండా వెళ్తున్న యూరియా ఆటో స్వాధీనం


యూరియాను స్వాధీనం చేసుకున్న రెవెన్యూ, పోలీసు అధికారులు

నకరికల్లు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : బిల్లులు లేకుండా యూరియాను తరలిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కే పుల్లారావు అన్నారు. మంగళవారం నకరికల్లు మీదుగా పిడుగురాళ్ళ వైపు వెళ్తున్న పల్నాడు జిల్లా కలెక్టర్ వీ అరుణ్ బాబు, ఎస్పీ కంచి శ్రీనివా సరావులు బిల్లులు లేకుండా సరఫరా అవుతున్న ఎరువులపై దృష్టి సారించాలని తహసీల్దార్ కే పుల్లారావుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో వాహనా లను తనిఖీ చేస్తుండగా 20 బస్తాల యూరియా ఆటోలో వెళ్తుండటాన్ని గమ నించి తనిఖీ చేశారు. డ్రైవర్‌ను ప్రశ్నించగా కుంకలగుంట నుంచి తెలంగా ణాలోని ఓ ప్రాంతానికి తీసుకు వెళ్త న్నట్టు డ్రైవర్ తెలిపాడు. దీంతో వ్యవసా య శాఖ ఏడీఏ శ్రీ కృష్ణ దేవరాయలు, ఏవో కే దేవదాసు, తహసీల్దార్ కే పుల్లారావు, ఏఎస్ఐ కేఎస్ఎన్ ప్రసాదులు ఆటో డ్రైవర్ సమాచారం మేరకు విచారణ చేపట్టారు. కుంకలగుంటలో విచారణ సమయంలో వీఆర్‌వో ఆవుల కృష్ణకుమారి, వ్యవసాయ సహాయకులు విజయ లక్ష్మి తదితరులు ఉన్నారు.

సమాజాన్ని చైతన్యపరిచిన కళాకారులు


సంస్మరణ సభలో మాట్లాడుతున్న లక్ష్మణరావు

తెనాలి అర్బన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : సమాజంలో చైతన్యం తెచ్చేందుకు దివంగత కళాకారులు సుంకర సత్యనారాయణ, వాసిరెడ్డి భాస్కరరావు, నార్ల చిరంజీవి కృషి చేశారని, సాహిత్యవేత్త లక్కరాజు లక్ష్మణరావు చెప్పారు. గాంధీనగర్‌లోని ఇప్టా కార్యాలయంలో కళాకారుల సంస్మరణ సభల్లో భాగంగా ముగ్గురు కళాకారులకు నివాళులర్పించారు. కమ్యూనిస్టు పత్రికలకు రచనలు అందించారని, వేలాది కళారూపాలను ప్రదర్శించారని తెలిపారు. మా భూమి, ముందడుగు వంటి నాటకాలు ప్రజలను ఆలోచింపజేశాయని, రాష్ట్రపతి అవార్డులు సైతం తెచ్చిపెట్టాయన్నారు. కళాకారుల స్ఫూర్తితో నేటి తరం ముందుకు సాగాలని కోరారు. నాగమణి, బాలస్వామి, బొల్లిముంత కృష్ణ, బెల్లంకొండ వెంకట్, బదిరినాథ్ పాల్గొన్నారు.

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

సకాలంలో ఆస్తి పన్ను చెల్లించండి

● నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : నగర ప్రజలు నగర పాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తి పన్ను సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి నగరాభివృద్ధికి కి తోడ్పడాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. మంగళవారం నగరంలోని వెంకటరామా పౌల్ట్రీస్ మరియు వైష్ణవి కాంప్లెక్స్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి ఆస్తి పన్నుకు సంబంధించి చెక్కులను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కి ఆయన ఛాంబర్ నందు అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ వారిని అభినందించి మాట్లాడుతూ గుంటూరు నగరంలోని వెంకటరామా పౌల్ట్రీస్ టాక్స్ కు సంబంధించి రూ.25,21,397, వైష్ణవి కాంప్లెక్స్ ప్రాపర్టీస్ కు సంబంధించి రూ.13,42,143 విలువ గల చెక్కులను అందజేశారన్నారు. నగర ప్రజలు పాలక సంస్థకు చెల్లించాల్సిన పన్ను బకాయిలను ఎప్పటికప్పుడు చెల్లించాలన్నారు. ప్రజలు చెల్లించే పన్నుల ద్వారానే ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చడం జరుగుతుందన్నారు.

ఆక్రమణలు తొలగించాలి

నగరంలోని ప్రధాన రహదారులు, రోడ్డు మార్జిన్లు డ్రైన్ల పై ఉన్న ఆక్రమణలను యుద్దప్రాతిపదికన తొలగించి, మరల ఆక్రమణలు జరుగకుండా పర్యవేక్షణ చేయాలని కమిషనర్ పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని చుట్టుగుంట సెంటర్, నందివెలుగు రోడ్డు, యాదవ బజార్, బాలాజీ నగర్, బుడంపాడు తదితర ప్రాంతాలలో పర్యటించి ఆక్రమణలను, అభివృద్ధి పనులు, పారిశుధ్య పనుల పై అందిన ఫిర్యాదులను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యల పై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. పర్యటనలో ఇంచార్జ్ ఎస్ఈ సుందర్రామి రెడ్డి, డీఈఈ హనీఫ్, ఏఈ ప్రసాద్, పట్టణ ప్రణాళిక, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

రోగులకు సేవ చేయడం అదృష్టంగా భావించాలి

● జీజీహెచ్‌లో ఎమ్మెల్యే నసీర్ ఆకస్మిక తనిఖీ

గుంటూరు, సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): రోగులకు సేవ చేయడం వైద్యులు అదృష్టంగా భావించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రిని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత ఓపీ కేంద్రం వద్దకు వెళ్లి అక్కడ రోగులను పలకరించారు. బాధితుల ఆరోగ్య సమస్యలు, అందుతున్న వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫార్మా విభాగానికి వెళ్లి ప్రిస్క్రిప్షన్‌ను పరిశీలించారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కార్పొరేట్ దీటుగా ప్రభుత్వ వైద్యాన్ని పేదలకు చేరువ చేస్తున్నామని తెలిపారు.

యూరియా కొరత ఎక్కడుందో చెప్పండి

రాష్ట్రంలో యూరియా కొరత ఎక్కడా లేదు. సీఎం చంద్రబాబు నాయుడు అడిగిన వెంటనే కేంద్ర ప్రభుత్వం 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను పంపించింది. అసలు సమస్య లేకుండానే జగన్ విమర్శలు చేస్తున్నారు. అందుకే వైసీపీని పనికిమాలిన పార్టీ అంటున్నారు' అని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. స్థానిక రైలుపేటలో రూ.23.80 లక్షల విలువైన సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పోతురాజు సమత, చంద్ర, సుబ్రహ్మణ్యం, బాజీ మాస్టర్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): శ్రీ విశ్వకర్మ భగవానుని జయంతి, యజ్ఞ మహోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఏపీ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పావులూరి హనుమంతరావు కోరారు. స్థానిక అరండల్‌పేటలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన కూటమి ప్రభుత్వ పాలనలో ఈ నెల 17న జరిగే విశ్వకర్మ భగవాన్ జయంతి మహోత్సవాలను అన్ని జిల్లా కేంద్రాలలో నిర్వహించాలని కోరారు. వేడుకకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. భగవాన్ ప్రాధాన్యాన్ని గుర్తించి రాజధాని ప్రాంతంలో 100 అడుగుల విగ్రహంతో పాటు ఐదు ఎకరాల ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.

తురకపాలెంలో సాధారణ పరిస్థితులు నెలకొనేందుకు కృషి చేయాలి

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): తురకపాలెంలో సాధారణ పరిస్థితులు నెలకోనేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని జిల్లా ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కె.వి. సాయి ప్రసాదు అన్నారు. మంగళవారం గ్రామంలో ఆయన పర్యటించి గ్రామస్తులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాలుష్యానికి కారణంగా భావిస్తున్న క్వారీ లోని నీటి ప్రవాహాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో జి శ్రీనివాసరావు, పి ఎస్ ఎస్ శేఖర్ రెడ్డి, ఎం.ఉదయ భాస్కర్, టి.జాన్ బాబు, విశ్రాంత వ్యవసాయ శాఖ ప్రొఫెసర్లు ఎన్ వేణుగోపాలరావు, టివి రత్నారావు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సత్కారం

గుంటూరు (విద్య) సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఈనెల 5న జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులను యూటీఎఫ్ కార్యాలయంలో మంగళవారం సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, డిప్యూటీ డీఈవో ఏసురత్నం తదితరులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు మరింత బాధ్యతతో పనిచేయాలని విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు, అధ్యక్ష కార్యదర్శులు యూ.రాజశేఖర్ ఎం కళాధర్ , రాష్ట్ర సహాధ్యక్షురాలు ఏఎన్ కుసుమ కుమారి తదితరులు హాజరై ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

నాల్గవ తరగతి ఉద్యోగుల జిల్లా కార్యవర్గం ఎన్నిక

గుంటూరు సిటీ, సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): సంక్షేమ శాఖ ల వసతి గృహాల్లో పనిచేసే నాల్గవ తరగతి ఉద్యోగుల జిల్లా కార్యవర్గం ఎన్నికలు మంగళవారం జరిగాయి. జిల్లా అధ్యక్షుడిగా కాకర్ల పరమేశ్వరరావు, కార్యదర్శిగా రావులపల్లి ఆంజనేయులు, కోశాధికారిగా కే వీరాస్వామి, ఉపాధ్యక్షులుగా ఎన్ రమేష్, చల్లా రమేష్, సంయుక్త కార్యదర్శిగా వడ్డే కిషోర్, ఎం వెంకాయమ్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జీ దీదమ్మ, ఈసీ మెంబర్ గా అన్నమ్మ ఎన్నికయ్యారు.

మాస్టర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో గుంటూరు మాస్టర్స్ స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక కార్యక్రమం జరిగింది. ఎన్నిక కార్యక్రమాన్ని రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శి జే.లక్ష్మీనారాయణరెడ్డి పర్యవేక్షించారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా పెద్ది రమణారావు, ఉపాధ్యక్షుడిగా జటావత్ రాంబాబునాయక్, బండ్లమూడి సుబ్బయ్య, కార్యదర్శిగా మర్రి వెంకట సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులుగా నల్లపనేని శ్రీనివాస శైలేంద్ర, పులాకూరి వెంకట్రావు, కోశాధికారిగా వక్కలగడ్డ ఫణి కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఎన్.అఖిల్‌చౌదరి, నందిగల ప్రసాదరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ఈ నెల14న ఎన్టీఆర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి మాస్టర్ స్విమ్మింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల్గిన వారు 76664 45566 అనే నెంబర్లో సంప్రదించాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గుంటూరు, సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా బుధవారం మిర్చియార్డు, అంకిరెడ్డిపాలెం, ఆదర్శనగర్, మహర్షి దయానందనగర్ ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డిప్యూటీ ఈఈ రాజమోహన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు.



డీటీ రమేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న అంబటి, ఏసురత్నం, మోదుగుల తదితరులు

అన్నదాత పోరు అభాసుపాలు

● నిరసనలో కనిపించని రైతులు ● మమ అనిపించిన వైసీపీ నేతలు

గుంటూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రైతాంగ సమస్యలపై వైసీపీ పిలుపునిచ్చిన అన్నదాత పోరు కార్యక్రమం జిల్లా కేంద్రం గుంటూరులో అభాసుపాలైంది. వ్యవసాయ రంగ సమస్యలపై చేపట్టిన నిరసనలో ఏ ఒక్క రైతూ కనిపించలేదు. నేతలు కూడా నిరసన కార్యక్రమాన్ని మమ అనిపించినట్లుగా వ్యవహరించారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, గుంటూరు పార్లమెంటు పరిశీలకుడు పోతిన మహేష్, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, వైసీపీ నగర అధ్యక్షురాలు షేక్ నూరిఫాతిమాతో పాటు పలువురు నేతలు నిరసన కార్యక్రమానికి హాజరయ్యారు. అన్ని డివిజన్ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్న వైసీపీ పిలుపు మేరకు నేతలు కలెక్టరేట్ ఎదుటకు చేరుకున్నారు. నేతలు నిరసనలో మీడియాకు కనిపించేందుకు పోటీపడుతూ కార్యక్రమాన్ని మమ అనిపించారు. రైతాంగ సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని నేతలు విమర్శలు గుప్పించారు. రైతులకు అందించాల్సిన యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తూ నిలువునా దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో డీటీ రమేష్‌కు వైసీపీ నేతలు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, నేతలు బలసాని కిరణ్‌కుమార్ (ప్రత్తిపాడు), వనమా బాలవజ్రబాబు(తాడికొండ), మెట్టు వెంకటప్పారెడ్డి, మండెపూడి పురుషోత్తం, ప్రేమ్‌కుమార్, కోటేశ్వరరావు, పలువురు కార్పొరేటర్లు, నాయకులు ఉన్నారు.

పోలీసుల ఆంక్షలున్నా....

నిరసన కార్యక్రమానికి పోలీసుల ఆంక్షలున్నప్పటికీ వైసీపీ నాయకులు ఉల్లంఘిస్తూ నిరసన ప్రదర్శనలతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగించారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు తన అనుచరులతో కలిసి వైసీపీ జెండాలతో కంకరగుంట బ్రిడ్జిమీదుగా నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్కడ నుంచి కార్యకర్తలతో యదేచ్ఛగా కలెక్టరేట్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

రెడ్డిపాలెంలో క్షుద్రపూజల కలకలం

● భయంతో పోలీసులకు సమాచారం ఇచ్చిన స్థానికులు

● పోలీసుల ఆదుపులో వ్యక్తులు



తలపై నిప్పులకుంపటితో క్షుద్రపూజలు చేస్తున్న శాలిని

గుంటూరు (తూ ర్పు), సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నగర శివారు శివారె డ్డిపాలెంలో క్షుద్ర పూజల కలకలం రేగింది. చంద్రగ్ర హణం రోజు నుంచి త్రికోణంతో చేస్తున్న హోమం, తలపై నిప్పులకుంపటి పెట్టుకుని ఇద్దరు వ్యక్తులు పూజలు చేసి, స్వామికి నైవేద్యం పెడుతున్నారు. దీంతో గ్రామస్థులు ఒక్కసారి భయాందోళనకు గురయ్యారు. దీంతో నల్లపాడు, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రంగంలోకి దిగి పూజలు చేస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. కొన్ని రోజులుగా శ్రీనివాసరావు అనే వ్యక్తి గ్రామంలోని శివాలయం వద్ద ఉంటూ పూజలు చేస్తున్నారు. అయితే ఆలయంలో పూజలు చేస్తున్నారనుకుని ఎవరూ ఏమి ప్రశ్నించలేదు. రెండ్రోజుల కిందట గ్రహణం రోజున త్రికోణ ఆకారంతో హోమశాల ఏర్పాటు చేసి నిప్పుల కుంపటిని నెత్తిన ధరించి పూజలు చేస్తుండటం గ్రామస్థులు కొందరు ఫోటోలు, వీడియోలు తీశారు. మరుసటి రోజు అవి గ్రామస్థులందరికీ తెలియడంతో ప్రజలు ఆందోళకు గురయ్యారు. అదేమని పూజలు చేస్తున్న నిర్వాహకుడు శ్రీనివాసరావును ప్రశ్నించారు. గ్రామస్థుల నుంచి సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని భయానకం కలిగించేలా పూజలు చేస్తున్న శ్రీనివాసరావును ఆయన శిష్యురాలు శాలినిని అదుపులోకి తీసుకున్నారు.

ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా గంగాధర్

గుంటూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్‌గా గుంటూరు నగరానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు వెలగలేటి గంగాధర్‌ని కూటమి ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడటంతో మంగళవారం పలువురు బీజేపీ నాయకులు అరండల్‌పేటలోని గంగాధర్ కార్యాల యానికి వెళ్లి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ తనకు ఈ పదవి రావటానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వీవీఎన్ మాధవ్, రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి నూకల మధుకర్, జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ, సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

కలెక్టరేట్‌లో నవీకరించిన వీసీ హాల్ ప్రారంభం

గుంటూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌లో అధునాతన సదుపాయాలతో నవీకరించిన వీడియో కాన్ఫరెన్స్ హాల్‌ని కలెక్టర్ నాగలక్ష్మి ప్రారంభించారు. మంగళవారం ఉదయం ఆమె సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజతో కలసి రిబ్బన్ కత్తిరించి లోపలికి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా శాస్త్రోక్తంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సమావేశ మందిరంలో నూతనంగా ఏర్పాటు చేసిన పీఏ సిస్టమ్, వీడియో కాన్ఫరెన్స్ సిస్టమ్, ఫర్నిచర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ఎస్ కె.ఖాజావలి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఏపీడబ్ల్యూఐడీసీ అనీల్‌కుమార్, కలక్టరేట్ ఏవో పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

17 నుంచి ప్రధాని జన్మదిన సేవా పక్షోత్సవాలు

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు

గుంటూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సేవా పక్షో త్సవాలు సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 వరకు నిర్వహించనున్నట్లు బీజేపీ నేతలు తెలిపారు. మంగళవారం లాలుపురం రోడ్‌లోని స్థానిక జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యశాల జరిగింది. ఈ కార్యశాలకు పార్టీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ రాబోయే పది హేను రోజుల్లో నరేంద్ర మోదీ జన్మదినం పురస్కరించుకొని భారీగా సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సేవా పక్వాడ కార్యక్రమాల కన్వీనర్లు చరక కుమార్‌గౌడ్, బజరంగ్ రామకృష్ణ, మార్తా నరేంద్ర, ఇతర నాయకులు మకుటం శివ, దర్శనపు శ్రీనివాస్, బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్ పాల్గొన్నారు

ఎన్టీఆర్ స్టేడియంలో వసతులు కల్పించాలి

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): అధికారుల నిర్లక్ష్యంతో ఎన్టీఆర్ స్టేడియంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ లాల్‌వజీర్ అన్నారు. స్టేడియంలో వసతులు కల్పించాలని కోరుతూ మంగళవారం స్టేడియం ఎదుట నిరసన తెలిపారు. నిరసనల్లో వాకర్స్, స్థానికులు పాల్గొన్నారు.



ఉమ్మడి జిల్లాలోని ఎనిమిది మండలాలకు స్వచ్ఛ రథాలు

ప్రతి రెండు రోజులకు ఒక గ్రామం వెళ్లేలా ప్రణాళిక

నిర్వహణ బాధ్యత మండల అభివృద్ధి అధికారికి

చెత్త ఇస్తే.. సరుకులు ఇస్తారు

చెత్త తీసుకొని సరుకులు ఇచ్చే స్వచ్ఛ రథం

గుంటూరు సిటీ, సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): చెత్త తీసుకొని.. నిత్యవసర సరుకులు ఇచ్చే స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లాలో విస్తరించనున్నారు. అందులో భాగంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలోని మరో ఎనిమిది మండలాలకు స్వచ్ఛ రథాలను కేటాయించేందు కు పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు రం గం సిద్ధం చేస్తున్నారు. తెనాలి, పెదకాకాని, దుగ్గిరాల, బాపట్ల, రేపల్లె, సత్తెనపల్లి, చిలకలూరిపేట, మాచర్ల మండలాలకు నూతనంగా స్వచ్ఛ రథాలను మంజూరు చేయనున్నారు. ఆ యా మండలాల్లోని మండల పరిషత్ అభివృద్ధి అధికా రికి వాహనాలకు సంబంధించిన పూర్తి బాధ్యతను అప్పగిస్తారు. మండలానికి కేటాయించిన స్వచ్ఛ రథాలను ఏ రోజు ఏ గ్రామానికి పంపాలన్న విషయాన్ని కూడా మండల పరిషత్ అభివృద్ధి అధికారి నిర్ణయించే విధంగా ఆదేశాలు జారీ చేయ నున్నారు. మండల పరిధిలోని స్వచ్ఛ రథం ప్రతి రెండు రోజులకు ఒక గ్రామం వెళ్లేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుంది.

స్వచ్ఛ రథం అంటే....

తడి చెత్త... పొడి చెత్త మీద ప్రజలకు ఎంత అవ గాహన కల్పించినా క్షేత్ర స్థాయిలో పెద్దగా ప్రయో జనం ఉండటం లేదన్న భావన పంచాయతీరాజ్‌శాఖ ఉన్నతాధికారుల్లో ఉంది. ఈ సమ స్యను అధిగమించేందుకు స్వచ్ఛ రథం కార్యక్ర మం చేపట్టారు. స్వచ్ఛ రథం ద్వారా చెత్తను తీసుకొని నిత్యావసర వ స్తువులు అంద జేస్తారు. దానివల్ల పంచాయతీ పరిధిలోని ప్రజలకు మేలు జరుగుతుంది.. చెత్త సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందన్న ఆలోచనతో కార్యక్రమం ప్రవేశపె ట్టారు. గుంటూరు రూరల్ మండలంలో ఈ కార్యక్రమం ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. అది విజయవంతం కావటంతో కార్యక్రమం ఉమ్మడి జిల్లాలో ఆర్థికంగా పరి పుష్టి కలిగిన మండ లాలకు వి స్తరిం చేందుకు రంగం సిద్ధం అవుతోంది.

చెత్తంటే ప్లాస్టిక్ డబ్బాలు, కవర్లు, గాజు సీసాలు, న్యూస్ పేపర్‌లు, అట్టలు, నూనె డబ్బాలు. ఇప్పటి వరకు వీటిని వ్యర్థంగా పడేసేవాళ్లం. ఇప్పుడు ఆ వ్యర్థం అయిన వాటితోనే ఇంట్లోకి అవసరం అయ్యే నిత్యావసర వస్తువులు తీసుకోవచ్చు. కొత్తగా ప్రవేశ పెట్టిన స్వచ్ఛ రథం కార్యక్రమంలో చెత్తను తీసుకొని నిత్యా వసర వస్తువులు ఇస్తారు.

ఎక్కడికి వెళితే అక్కడే పోషణ



సత్తెనపల్లి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : అంగన్ వాడీ కేంద్రాలకు అందించే పోషణ సరుకులు ఇక పై ఎక్కడి నుంచైనా పొందవచ్చు. ఇందుకోసం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్ వాడీ కేంద్రాల్లో ఏ సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నాయి. కేంద్రాల్లో అవకతవకలకు చెక్ పెట్టేందుకు ఇప్పటికే పోషన్ ట్రాకర్ యాప్‌ను ప్రవేశ పెట్టారు. ఇందులోనే మైగ్రేషన్ ఆప్షన్‌తో సరుకులు ఎక్కడి నుంచైనా పొందే వెసులుబాటు కల్పించారు. ఇన్నాళ్ళు కేంద్రాల్లో మాత్రమే లబ్ధిదారులకు సరుకులు అందజేస్తున్నారు. తద్వారా అవకతవకలకు కొంత మేర ఆస్కారం ఉంటుంది. ఇప్పటి వరకు ఇంతర ప్రాంతాలకు వలస వెళ్ళినా పోషణ సరుకులు ఇచ్చే సమ యంలో స్థానికంగా లేకుంటే ఆ నెల అందేవి కావు. దీనిని ఆసరాగా చేసుకుని కొందరు సరు కులను పక్కదారి పట్టించే వారు. దీనికి ఇప్పుడు అడ్డుకట్ట పడింది. కేంద్రాలకు రాలేని గర్భిణీలు ఎక్కడ ఉంటే అక్కడకు సమీపంలోని అంగన్ వాడీ కార్యకర్త ఫోన్‌లో యాప్ ఓపెన్ చేసి ముఖ ఆధారిత గుర్తింపు, వేలి ముద్ర వేసి పోషకాహారం పొందవచ్చు. వలస వెళ్లిన వారు సైతం నివాసం ఉన్న చోటే అక్కడ అంగన్ వాడీ కేంద్రాలకు వెళ్ళి సరుకులు తీసుకోవచ్చు. ముందుగా సమాచారం ఇస్తే సంబంధిత ప్రాంతాల్లోని అంగన్ వాడీ కార్యకర్తలు మైగ్రేషన్ ఆప్షన్‌తో సేవలు అందిస్తారు.

పుట్టింటికి వెళ్ళినా సరుకులు తీసుకోవచ్చు

పల్నాడు జిల్లా ఐసీడీఎస్ పీడీ ఎం ఉమాదేవి

ఉపాధి కోసం కొందరు ఇతర జిల్లాలకు వెళ్ళి మూడు నాలుగు నెలలు అక్కడే ఉంటున్నారు. గర్భిణులు, బాలింతలు పుట్టింటికి వెళ్ళినా అక్కడ సరుకులు తీసుకోవచ్చు. గర్భిణులు, బాలింతలు, శిశువులు, ఆరు సంవత్సరాల లోపు చిన్నారుల వివరాలను ఇటీవల అంగన్ వాడీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి యాప్‌లో నమోదు చేశారని పల్నాడు జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం ఉమాదేవి పేర్కొన్నారు.

వీఆర్వోలపై పని ఒత్తిడి తగ్గించాలి

అమరావతి, సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా వీఆర్వోలు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారని, వారి సమస్యలు పరిష్కరించాలని ఏపీ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బీహెచ్ రవీంద్రరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిరియాల లక్ష్మీనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్, రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.జయలక్ష్మిని రాష్ట్ర సచివాలయంలో మంగళవారం కలిసిన వారు వీఆర్వోల సమస్యలను ఆమెకు వివరించారు. కాగా, వెంటనే 15 రోజుల సర్వే ట్రైనింగ్ చేపట్టి, పరీక్షలు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలిచ్చారని వారు తెలిపారు.

ఇండియన్ స్కిల్ కాంపిటీషన్‌పై అవగాహన సదస్సు



ఇండియా స్కిల్ కాంపిటీషన్ గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న వీసీ గంగాధరరావు

ఏఎన్‌యూ సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఇండియా స్కిల్ కాంపిటీషన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు రిసోర్స్ పర్సన్ కే ప్రేమ్ కుమార్, నేషనల్ స్కిల్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎంఎస్‌డీసీ) స్టేట్ కోఆర్డినేటర్ కే సంజీవరావు మాట్లాడుతూ ఒలంపిక్స్ క్రీడలో శిక్షణ ఎలా ఉంటుందో ఇండియన్ స్కిల్ కాంపిటీషన్ కూడా అలాగే ఉంటుందన్నారు. దీనిలో పాల్గొనే వారు 30వ తేదీలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అనంతరం వీసీ ఛాంబర్‌లో వీసీ గంగాధర్‌రావును కలిసి ఇండియా స్కిల్స్ కాంపిటీషన్ - 2025 గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెక్టారు రత్న షీలామణి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జీ సింహాచలం, సీడీసీ డీన్ ప్రొఫెసర్ వీ రవికుమార్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సీహెచ్ లింగరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

జేజేఎం పనులు

సత్వరమే పూర్తి చేయాలి

● కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తాడికొండ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో సురక్షితమైన తాగునీరు సరఫరాకు జల్ జీవన్ మిషన్ ద్వారా మంజూరు చేసిన పనులను సత్వరమే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని శంకరన్ మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ నాగలక్ష్మి, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణకుమార్‌తో కలిసి జలజీవన్ మిషన్, ఇతర పథకాల ద్వారా మంజూరు చేసిన తాగునీటి సరఫరా



జేజేఎం పనులపై కలెక్టరేట్‌లో సమీక్షిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి, పక్కన ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్

పనులపై గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. తాడికొండ నియోజకవర్గ పరిధిలోని తాడికొండ, ఫిరంగిపురం, మేడికొండూరు, తుళ్లూరు మండలాల్లో జేజేఎం ద్వారా జరుగుతున్న నీటి సరఫరా పంపిణీ పైపులైను, నీటి వనరుల పెంపుదల, ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ఏర్పాటు మరమ్మతు పనుల పురోగతిపై గ్రామాల వారీగా అధికారులతో సమీక్షించి పనులు వేగవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలన్నారు. మంచినీటి సరఫరా మెరుగుదలకు సంబంధించి అవసరమైన చిన్న, మధ్యతరహా పనులకు ప్రతిపాదనలు వారం రోజుల్లో తయారుచేసి అందిస్తే అనుమతులు మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. పెద్ద పనులకు సంబంధించి రెండు వారాల్లో ప్రతిపాదన సిద్ధం చేసి రాష్ట్రస్థాయిలో అనుమతులు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు 70 నుంచి 80 శాతం పూర్తయిన వాటికి అధిక ప్రాధాన్యం ఇచ్చి సత్వరమే పూర్తి అయ్యేలా ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ డబ్ల్యు ఎస్‌ఈ కళ్యాణ్ చక్రవర్తి, డీఈఈ ఏ రామకృష్ణ, సొసైటీ అధ్యక్షుడు వాసిరెడ్డి జయరామయ్య, ఏఈలు, కాంట్రాక్టర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె

● ప్రైవేటు డిగ్రీ కాలేజీల సంఘాల ప్రకటన

అమరావతి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): డిగ్రీ కాలేజీలకు ఫీజుల బకాయిలు, ఇతర సమస్యలను ప ది రోజుల్లో పరిష్కరించకపోతే సమ్మెకు దిగుతామని, నిరవధికంగా కాలేజీలను మూసివేస్తామని ప్రై వేటు డిగ్రీ కాలేజీ యాజయాన్యాల సంఘాలు ప్రకటించాయి. రెండు ప్రధాన సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.రమణాజీ, సి.విజయభాస్కర్ రెడ్డి, పి.జయరాం, వి.పెద్దిరాజు మంగళవారం వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు. ఫీజుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రస్తుత అవసరాలకు తగ్గట్టుగా డిగ్రీ కోర్సులకు కొత్త ఫీజులు ఖరారు చేయాలని, డిగ్రీ కోర్సులకు ఫీజులు నిర్ణయించే అధికారం ఉన్నత విద్య కమిషన్ నుంచి యూనివర్సిటీల పరిధిలోకి మార్చాలని డిమాండ్ చేశారు. ఇంకా పలు డిమాండ్లు పేర్కొన్నారు.

గాంధీ నగర్‌లో యువకుడి హత్య

● పాత కక్షలు.. అసభ్యకర దూషణలు.. కర్రలతో దాడి

● జీజీహెచ్ నుంచి డిశ్చార్జి... ఇంట్లో మృతి



మణికంఠ (ఫైల్)

గుంటూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక లాలాపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని గాంధీనగర్‌లో పెంట్యాల మణికంఠ(26) అనే యువకుడు హత్యకు గురయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్ఆర్‌కాలనీ పరిధిలోని గాంధీనగర్ మూడో లైన్‌కు చెందిన పెంట్యాల హనుమంతరావు, మహాలక్ష్మీ దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె సంతానం ఉన్నారు. చిన్న కుమారుడు మణికంఠ బీటెక్ పూర్తి చేసి ప్రస్తుతం పెద్ద మార్కెట్లో అకౌంట్స్ చూస్తున్నారు. సుమారు ఏడాది క్రితం తమ నివాస ప్రాంతంలో యశ్వంత్ అనే యువకుడికి మణికంఠకు మధ్య చిన్న విషయంలో గొడవ జరిగింది. యశ్వంత్ గతంలో ఇదే ప్రాంతంలో ఉండి ఐదేళ్ల క్రితం కుటుంబంతో కేవీపీ కాలనీకి మాకాం మార్చాడు. అప్పటి నుంచి వారి మధ్య పాత కక్షలు ఉండటంతో అప్పుడ ప్పుడు ఎదురైన సందర్భంలో ఒకరినొకరు దూషించుకుంటూ ఉన్నారు. ఎల్ఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం నిమజ్జన సందర్భంగా సోమవారం రా త్రి ఊరేగింపు జరిగింది. ఈ సందర్భంగా మణికంఠ యశ్వంత్‌లు మద్యం తాగి ఉన్నారు. పాతకక్షల నేపథ్యంలో తిట్టుకున్నారు. అదే సమయంలో మణికంఠ తన తల్లిని దూషించాడని తల్లి చనిపోవడంతో ఆమెను దూషించడాన్ని తట్టుకోలేకపోయాడు. సోమవారం రాత్రి యశ్వంత్ కొంతమంది యువకులను వెంటబెట్టుకుని గాంధీనగర్ వచ్చి అక్కడ వినాయక పందిరి కోసం గతంలో ఏర్పాటు చేసిన సర్వేబాదులు తీసుకొని మణికంఠపై దాడి చేశారు. ఈ ఘటనలో మణికంఠ తలకు బలమైన గాయం కావడంతో వెంటనే ఆయనను తరలించారు. జీజీహెచ్‌లో వైద్య పరీక్షలు చేసిన వైద్యులు మంగళవారం ఉదయం ఎటువంటి ప్రమాదం లేదని డిశ్చార్జ్ చేశారు. ఇంటికి వెళ్లిన కొద్ది సమయానికే బాత్రూంకి వెళ్ళిన మణికంఠ పడిపోయాడు. కుటుంబసభ్యులు వెంటనే మణికంఠను కొత్తపేటలోని ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకు వెళ్లాగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మణికంఠ తండ్రి పెంట్యాల హనుమంతరావు ఫిర్యాదు మేరకు లాలాపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మణికంఠ హత్య కారణమైన యశ్వంత్‌తో పాటు మరికొందరు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారి స్తున్న ట్లు తెలిసింది. మణికంఠ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు.

ఓవరాల్ అండర్ 14 చాంపియన్ డుంబ్రిగుడ



బహుమతులు ప్రదానం చేస్తున్న డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ సదా భార్గవి

ఏఎన్‌యూ, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల స్టేట్ స్పోర్ట్స్ మీట్ - 2025 ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో మంగళవారం ముగిశాయి. ఈ పోటీలలో 28 ఏకలవ్య పాఠశాలల నుంచి 600 మంది బాలికలు, 692 మంది బాలురు పాల్గొన్నారు. ము ఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ సెక్రెటరి ట్రైబల్ వెల్ఫేర్ మల్లికార్జున నాయక్, డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫే ర్ సదా భార్గవి సెక్రటరి గురుకులం గౌతమి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రాష్ట్రస్థాయి క్రీడలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన క్రీడాకారులకు అభినందనలు తెలి పారు. జాతీయస్థాయికి అర్హత సాధించిన క్రీడాకారులు ఒడిశాలోని రూర్కెలలో ఏకలవ్య పాఠ శాలలపోటీలలో పాల్గొంటారన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో విజయం సాధించిన క్రీడాకారు లకు ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు ప్రదానం చేశారు. స్వర్ణ, రజిత, కాంస్య పత కాలు అందచేశారు. ఓవరాల్ అండర్ 14 చాంపియన్ డుంబ్రిగుడ, అండర్ 19 చాంపియన్ చింతూరు క్రీడాకారులను అభినందించారు. జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని పిల్లలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాలలో సంయుక్త కార్యదర్శి ప్రసాద్,శ్యామ్ పాల్గొన్నారు

సెమీకండక్టర్ టెక్నాలజీపై నేటి నుంచి సింపోజీఎం

మంగళగిరి సిటీ, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): అమరావతిలోని ఏపీ విట్ యూనివర్సిటీలో ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు నేషనల్ సెమీ కండక్టర్ టెక్నాలజీపై సింపోజీఎం- 2025 జరుగుతుందని వర్సిటీ ఉపకులపతి డాక్టర్ ఎస్‌వీ కోటారెడ్డి తెలిపారు. మంగళగిరిలోని ఎఫ్ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కార్యాలయంలో మంగళవారం సింపోజీఎం తాలూకా బ్రోచర్లను ఆవిష్కరించి వివరాలను వెల్లడించారు. ఏపీ విట్ యూనివర్సిటీ, ఎఫ్ట్రానిక్స్ సిస్టమ్స్, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండి యన్ ఇండస్ట్రీ (సీఐఐ) ఏపీ, ఐటీ అసోసియేషన్ ఆఫ్ ఏపీ (ఐటీఏ ఏపీ) సంస్థలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని తెలిపారు. భారత్‌లో సెమీ కండక్టర్ అప్లికేషన్ డిజైన్, చిప్ డిజైన్ రంగాల్లో సామర్థ్యాలను పెంచుకోవలసిన అవసరం వుందని అభిప్రాయ పడ్డారు. మూడు రోజులపాటు జరిగే ఈ సింపో జీఎంలో వీసీలు, ప్రొఫెసర్లు, ఫ్యాకల్టీ, రీసెర్చ్ స్కాలర్లు, ఇండస్ట్రీ ప్రొఫెషనల్స్ పాల్గొని కీ నోట్లు, టెక్నికల్ సెషన్లు, వర్క్‌షాపుల ద్వారా విస్తృత అవగాహన కల్పిస్తారని చెప్పారు. ఎఫ్ట్రానిక్స్ ఎండీ డీ రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో స్వదేశీ ప్రొడక్ట్, అప్లికేషన్ డిజైన్ అవసరం ఎంతో వుందన్నారు. దిగుమ తులపై ఆధారపడకుండా దేశీయ డిజైన్ సామ ర్థ్యాలతో అధిక విలువ కలిగిన ఉద్యోగాలను మన దేశంలో సృష్టించవచ్చని, తద్వారా దేశం వికసిత్ భారత్ వైపు సాగుతుందని తెలిపారు. సెమీకండక్టర్ చిప్స్ ప్రపంచ వ్యా ప్తంగా అన్ని చోట్లా ఇమిడి వున్నాయని, నేటికీ వీటి వినియోగం జనాభా కంటే 40 రెట్లు ఎక్కువగా వుందని వివరించారు. అకడమిక్ ఫ్యాకల్టీ, విద్యార్థులు, స్థానిక ఇండస్ట్రీ ప్రతినిధులు సింపోజీఎంలో పాల్గొని నిపుణులతో నేరుగా చర్చించి సాంకేతిక ఆలోచనలను పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐఐ ఏపీ వైస్‌చైర్మన్ నరేంద్రకు మార్, ఐటీఏపీ అధ్యక్షుడు ఇంద్రజిత్ పాల్గొన్నారు.



సింపోజీఎం బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న ఎఫ్ట్రానిక్స్ ఎండీ రామకృష్ణ, విట్ వీసీ కోటా రెడ్డి తదితరులు

విద్యుత్ ఉద్యోగుల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

గుంటూరు, సెప్టెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఏపీ స్టేట్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగుల రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్, టెన్నిస్ పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. అడవి తక్కెళ్ళపాడులోనున్న సబ్ స్టేషన్ ప్రాంగణంలో జరుగుతున్న ఆయా పోటీలను ఏపీసీపీడీసీఎల్ టెక్నికల్ డైరక్టర్ ఆవుల మురళీకృష్ణయాదవ్ లాంఛనంగా ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే పోటీల్లో రాష్ట్రంలోని మూడు డిస్కింలకు చెందిన ఉద్యోగులతో పాటు ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కోల ఉద్యోగులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా డైరక్టర్ మురళీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో ఒత్తిడికి గురయ్యే ఉద్యోగులకు క్రీడలు మాన సిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. శారీరక దారుఢ్యానికి కూడా క్రీడలు దోహదపడతాయన్నారు. క్రీడా స్ఫూర్తితో ఉద్యోగులు పోటీల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సీజీఎమ్ (ఆపరేషన్) కె వెంకటకృష్ణ, ఆపరేషన్ ఎస్‌ఈలు చల్లా రమేష్ (గుంటూరు) ఎమ్ శ్రీనివాసరావు (సీఆర్ డిఏ) జీ ఆంజనేయులు (బాపట్ల), గుంటూరు-1 ఇఇ తిరుమలశెట్టి శ్రీనివాసబాబు, ఎస్ఏవో పాశం రామిరెడ్డి, ఏఈ కన్‌స్ట్రక్షన్ చాగంటి వీరారెడ్డి పలువురు అధికారులున్నారు.



జ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభిస్తున్న డైరెక్టర్ మురళీకృష్ణయాదవ్ ఇతర అధికారులు

పండగే పండగ

(5వ పేజీ తరువాయి)

గృహావసరాలకు కావాల్సిన ఎలక్ట్రానిక్ పరికరాలు, వాహనాలు కొనడం తెలుగు ప్రజల ఆనవాయితీ. ఈ పండగ సమయంలోనే టీవీలు, వాషింగ్‌మిషన్లు, రిఫ్రిజిరేటర్లు, మిక్సర్, గ్రైండర్లు, ఏసీలు, ఓవెన్లు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు బైక్‌లు, కార్లు కొనుగోలు చేస్తుంటారు. ప్రత్యేకించి దసరా సందర్భంగా పలువురు వాహనాలు కొనుగోలు చేస్తుంటారు. పాత వస్తువులు, వాహనాలను కొత్త వస్తువులు, వాహనాలతో రీప్లేస్ చేసేందుకు ఆసక్తి చూపుతారు. సరిగ్గా అలాంటి సమయంలో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ కారణంగా ఒక్కో వస్తువుపై రూ.2 నుంచి 15 వేల వరకూ ధర తగ్గే అవకాశం కనిపిస్తోంది.

● భారీగా తగ్గనున్న ధరలు..

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా ఎలక్ట్రానిక్ వస్తువులు, వాహనాల ధరలు బాగా తగ్గనున్నాయి. ప్రస్తుతం ద్విచక్ర వాహనాలపై 10 శాతం వరకూ జీఎస్టీ తగ్గింది. దీంతో ఒక్కో వాహనంపై 10 నుంచి 15 వేల వరకూ ఊరట లభించినట్లే చెప్పాలి. కార్లకైతే ఈ తగ్గింపు 50 నుంచి 75వేల వరకూ తగ్గనున్నాయి. ప్రస్తుతం 28 శాతం జీఎస్టీ శ్లాబులో ఉన్న టీవీలు, వాషింగ్ మిషన్లు, ఫ్రిజ్‌లు, సెల్‌ఫోన్లను 18 శాతం శ్లాబుకు తగ్గించడంతో వాటి ధరలు రూ.2 నుంచి 10 వేల వరకూ తగ్గుదల కనిపించే అవకాశం ఉంది. సరిగ్గా ఈ అవకాశాన్నే వాణిజ్య సంస్థలు సొమ్ము చేసుకోవడానికి భారీ రాయితీలను ప్రకటిస్తున్నాయి.

● భారీ ఆఫర్లు.. డిస్కౌంట్లు

దసరా, దీపావళి అమ్మకాలే అన్ని వాణిజ్య సంస్థలకు కీలకం. ఈ ఒక్క పండుగ సందర్భంగానే ఉమ్మడి గుంటూరు జిల్లాలో 125 నుంచి 150 కోట్ల రూపాయల మేర అమ్మకాలు జరుగుతాయని అంచనా. కరోనా తర్వాత అమ్మకాలపై ఒకింత ప్రతికూల ప్రభావం పడింది. అయినా పండుగ అమ్మకాల విషయంలో ఆ ప్రభావం పెద్దగా కనిపించలేదనే చెప్పాలి. అందుకు కారణం పండుగ సమయంలో వినియోగదారుడిని ఆకర్షించేలా భారీ రాయితీలు ప్రకటించడమే. ఈ సారి కూడా వాణిజ్య సంస్థలు పండగల సందర్భంగా భారీ ఆఫర్లు ప్రకటిస్తున్నాయి. ఇప్పటికే ఈ-కామర్స్ దిగ్గజాలు సేల్స్ తేదీలను కూడా ప్రకటించారు. తొలుత ఈ నెల 15 నుంచి ఆఫర్ సేల్స్ ప్రారంభించాలనుకున్న సంస్థలు, కొత్త జీఎస్టీ అమలు కోసం ఈ నెల 23 వరకూ వాయిదా వేశాయి. మిగిలిన ఆఫ్‌లైన్ వాణిజ్య సంస్థలు కూడా అదేబాట పట్టాయి. ఒక్కో సంస్థ 5 నుంచి 40 శాతం వరకూ రాయితీలు ఇవ్వడమే కాకుండా, కార్డు డిస్కౌంట్లు, ఫ్రీగిఫ్టుల పేరుతో వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. ఒక్కో సంస్థ క్రెడిట్ కార్డుపై 5 నుంచి 15 వేల రూపాయల వరకూ ఇన్‌స్టెంట్ డిస్కౌంట్‌తోపాటు, క్యాష్‌బ్యాక్ ఆఫర్లను కూడా ఇస్తున్నాయి. ఇటు జీఎస్టీ తగ్గుదల, వాటికి తోడుగా భారీ ఆఫర్లు, డిస్కౌంట్లు మధ్య తరగతి వర్గాన్నే కాకుండా, సామాన్య ప్రజానీకాన్ని కూడా ఆకర్షిస్తున్నాయి. దీంతో వారంతా ఈనెలాకరు, వచ్చే నెలలో జరిగే పండుగ అమ్మకాల్లో తమకు కావాల్సిన వస్తువుల కొనుగోలు కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. జీఎస్టీ తగ్గుదల కారణంగా ఈసారి అమ్మకాల్లో కనీసం 20 నుంచి 30 శాతం పెరుగుదల ఉంటుందని చెబుతున్నారు.

గుంటూరు రూరల్ వార్తలు

◆ మంగళగిరి ◆ తాడికొండ ◆ ప్రత్తిపాడు

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

గుంటూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రూరల్ మండలం వెంగళాయపాలెం గ్రామానికి చెందిన కేతిపిల్లి నాగరాజు (36) విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందాడు. నాగరాజు రాడ్ బెండింగ్ పని మూరా మేస్త్రిగా జీవిస్తున్నాడు. మంగళవారం ఉదయం బ్రాడిపేట 6/6 లో నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ పైకి ఇనుప రాడ్లు లాగే క్రమంలో రాడ్డు పైన ఉన్న కరెంటు తీగలకు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు వెల్లడించారు. మృతుడికి తమ్ముడి వరుసైన నల్లపాటి నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రోజాలత తలిపారు.

కాకుమాను మండలంలో భారీ వర్షం

కాకుమాను, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కాకుమాను మండలంలో మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. వర్షం ధాటికి లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. రేటూరు, అప్పాపురం, వల్లూరు, చిన్న లింగాయపాలెం తదితర గ్రామాలలో సాగుచేసిన వరి పొలాల్లో వాననీరు బయటకు పంపించేందుకు అన్నదాతలు శ్రమించాల్సి వచ్చింది. గంటన్నర పాటు ఏకధాటిగా కురిసిన వర్షాలకు లోత ట్టు ప్రాంతాల గృహాల వాసులు నానా ఇబ్బందులు పడ్డారు.

14న స్త్రీ శక్తి ర్యాలీ, బహిరంగ సభ

గుంటూరు (తూర్పు), సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మహిళలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ నెల 14న నియోజకవర్గ కేంద్రంలో స్త్రీ శక్తి ర్యాలీ, అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తెలిపారు. మంగళవారం గుంటూరు విద్యానగర్ క్యాంపు కార్యాలయంలో కూటమి నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బూర్ల మాట్లాడుతూ ప్రత్తిపాడు ఎమ్మార్వో కార్యాలయం నుంచి నిమ్మగడ్డవారిపాలెం రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ, అనంతరం బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



సీఎం సహాయ నిధి చెక్కును అందజేస్తున్న టీడీపీ నాయకులు

మంగళగిరి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి పట్టణం, మండల పరిధిలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను స్థానిక నేతలు మంగళవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నవులూరు గ్రామానికి చెందిన కొత్తమాసు మౌనికకు మంత్రి నారా లోకేశ్ చొరవతో సీఎం సహాయ నిధి నుంచి రూ.5 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరైంది. స్థానిక నేతలు బాధితురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు ఎల్‌వోసీ మంజూరు పత్రాన్ని అందజేశారు. గ్రామ టీడీపీ అధ్యక్షుడు రుద్రు కోటేశ్వరరావు, నేతలు వేమూరి మైనర్‌బాబు, కొత్తా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఎర్రబాలెం గ్రామంలో చిమటా వెంకటేశ్‌కు రూ.3,56,300, మక్కె లక్ష్మీకి రూ.లక్షా 38,788 విలువైన చెక్కులను అందజేశారు. మంగళగిరి పట్టణంలోని పీఎంఏవై-ఎన్టీఆర్ నగర్ టిడ్కో ప్రాంగణంలో ఏ1 బ్లాకుకు చెందిన కొల్లూరి రాజ్యలక్ష్మికి రూ.లక్షా 25 వేల విలువైన ఎల్‌వోసీ మంజూరు కాగా, నేతలు బాధితురాలి ఇంటికి వెళ్లి అందజేశారు. తమకు సీఎంఆర్ఎఫ్ మంజూరు కావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేశ్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

తాడేపల్లిలో...

తాడేపల్లి టౌన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న వారికి మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతో టీడీపీ పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు మంగళవారం అందజేశారు. పట్టణంలోని 4వ వార్డుకు చెందిన బొమ్మిరెడ్డి అప్పిరెడ్డికి రూ.72480లు, 16వ వార్డుకు చెందిన గుండు వెంకటరమాదేవికి రూ.80112లు, 20వ వార్డుకు చెందిన మానుపాటి వెంకటేశ్వర్లుకు రూ.40350లు, 22వ వార్డుకు చెందిన సీతకు రూ.25000లు చెక్కులను అందజేశారు. బాధితులు నారా లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న వల్లభనేని వెంకట్రావు

కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి సాయం

● రూ.5 లక్షల విరాళం అందజేత



ఏరిస్ కంపెనీ అధినేత రత్తయ్యను సత్కరిస్తున్న కాళహస్తి సత్యనారాయణ

పెదనందిపాడు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక పీఏఎస్ కళాశాల అభివృద్ధికి దాత చేయూతనందించారు. ఈ మేరకు మంగళవారం కళాశాల అధ్యక్షుడు కాళహస్తి సత్యనారాయణకు కాకుమాను గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త నల్లమోతు రత్తయ్య ఐదు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. దాత రత్తయ్యను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ లావు రత్తయ్య, కోశాధికారి లావు ఆదిశేషయ్య, ఉపాధ్యక్షుడు సీహెచ్ చలపతిరావు, సంయుక్త కార్యదర్శి నర్రా బాలకృష్ణ, ప్రిన్సిపాల్ జి.వీరరాఘవయ్యలు ప్రత్యేకంగా అభినందించారు.

రెండు కార్లు ఢీ... నలుగురికి గాయాలు

మేడికొండూరు, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి): ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు, కార్ల వెనుక వస్తున్న రెండు మోటారు సైకిళ్ల ఒకదానినొకటి ఢీకొని నలుగురు వ్యక్తులు గాయపడిన సంఘటన మండలంలోని విశదల అడ్డరోడ్డు సమీపంలో మంగళవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం గుంటూరు వైపు నుంచి వస్తున్న కారు సత్తెనపల్లి వైపు నుంచి వస్తున్న కారును ఢీకొట్టింది. అదే సమయంలో సత్తెనపల్లి వైపు నుంచి వస్తున్న కారు వెనుక రెండు మోటార్ సైకిళ్లు ప్రమాదానికి గురైన కారును ఢీకొట్టడంతో మోటార్ సైకిళ్లపై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసును మేడికొండూరు పోలీసులు నమోదు చేశారు.

చిన్నారులకు కిట్స్ పంపిణీ

పెదనందిపాడు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు దాతల సహకారం అభినందనీయమని సీడీపీవో జి.విజయలక్ష్మి అన్నారు. స్థానిక కొత్తపాలెం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మండలంలోని 47 అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు పెదనందిపాడుకు చెందిన దాత కమ్మ సాంబశివరావు కుటుంబ సభ్యులు అందించిన కిట్స్‌ను చిన్నారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏఎస్ కళాశాల ప్రిన్సిపాల్ వీరరాఘవయ్య, హెచ్ఎం అనిత, సూపర్‌వైజర్ ఎండీ జరీనా పాల్గొన్నారు.

జీవన ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులనే వాడండి: ఏడీఏ

దుగ్గిరాల, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): జీవన ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు ఎక్కువగా వాడటం ద్వారా యూరియా వినియోగాన్ని తగ్గించుకోవచ్చునని జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ ఐ. సునీత అన్నారు. మండలంలోని పెదపాలెం, శృంగారపురం గ్రామాల్లో మంగళవారం జరిగిన అవగాహన సదస్సుల్లో అధిక ఎరువుల వినియోగంతో కలిగే నష్టాలు, పంటల సమగ్ర పోషక యాజమాన్యంపై రైతులతో ఏడీఏ చర్చించారు. ఏఈవో ప్రజ్ఞాన్‌బాబు, వీఏఏలు సుధీర్, మంజుల, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఎరువులపై రైతులు ఆందోళన చెందవద్దు


పెదనందిపాడు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఎరువుల సరఫరాపై రైతులు ఆందోళన చెందవద్దని ఏడీఏ మోహనరావు అన్నారు. పుసులూరులో జీడీసీఎంఎస్ ఎరువుల కేంద్రంలో మంగళవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు పలు సూచనలు చేశారు.

● తాడేపల్లి (ఇప్పటం): తాడేపల్లి మండలంలో యూరియా కొరత లేదని, రైతులకు యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ శాఖాధికారిణి పి.శిరీష తెలిపారు. ఇప్పటి వరకు 190 టన్నుల యూరియా 60 టన్నుల డీఏపీని రైతులకు సొసైటీలు, రైతు కేంద్రాల ద్వారా పంపిణీ చేసినట్లు తెలిపారు.

● మంగళగిరి సిటీ: మంగళగిరి మండలం కాజ గ్రామంలోని రైతు సేవా కేంద్రం ద్వారా 220 మంది రైతులకు 440 బస్తాల యూరియాను మంగళవారం పంపిణీ చేశారు. యూరియా పంపిణీని మంగళగిరి పీఏసీఎస్ అధ్యక్షుడు గాదె పిచ్చిరెడ్డి పర్యవేక్షించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పి.శ్రీనివాసరావు, జనసేన గ్రామ అధ్యక్షుడు అప్పికట్ల వెంకటరత్నం నాయుడు, రైతు నాయకులు దొడ్డక గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారం పంపిణీ

దుగ్గిరాల, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఈమని పీహెచ్‌సీ పరిధిలో తమ పర్యవేక్షణలో ఉన్న బాలింతలు, గర్భిణులకు పోషకాహారాన్ని డాక్టర్ ఎ.శ్రీవల్లి మంగళవారం అందించారు. సీహెచ్‌వో స్వరూపరాణి, హెచ్‌వీ కుమారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎంపికైన క్రీడాకారులతో వ్యాయామ ఉపాధ్యాయులు

గుంటూరు జిల్లా జూనియర్ షూటింగ్ బాల్ జట్ల ఎంపిక

మేడికొండూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మేడికొండూరు మండలం కొర్రపాడు జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో గుంటూరు జిల్లా షూటింగ్ బాల్ జూనియర్ బాలబాలికల జట్ల ఎంపిక మంగళవారం జరిగింది. గుంటూరు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 50 మంది బాలురు, 30 మంది బాలికలు హాజరయ్యారు. వీరిలో ప్రతిభ కనబరిచిన 12 మంది బాలబాలికలను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసినట్లు గుంటూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి బొంత అనిల్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 13, 14 తేదీలలో నెల్లూరు జిల్లా బుచ్చిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని వివరించారు.

242 మందికి కంటి పరీక్షలు

కాకుమాను, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కొమ్మూరులో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించిందని నిర్వాహకులు షేక్ అబ్దుల్ ఖుద్దూస్ తెలిపారు. కొమ్మూరులోని ఒక మదర్సా వద్ద మంగళవారం ఖుద్దూస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ ఎల్‌వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ సౌజన్యంతో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరానికి 242 మందికి నేత్ర పరీక్షలు వైద్యులు నిర్వహించగా 84మందికి ఆపరేషన్ అవసరం కాగా, 40మందికి కంటి పొరలు, 28మందికి కళ్లజోళ్లు అవసరం అని వైద్యుల సూచించినట్లు ఖుద్దూస్ తెలిపారు. వారందరికి ఉచితంగా చికిత్స చేయిస్తామన్నారు. కార్యక్రమంలో నిజాముద్దీన్, ఖాశీం, బుజ్జి, మాబు సుభాని, జానీ సైదా, ఆదిలక్ష్మి, బుడా, సయ్యద్ , బాజీ, రహీం పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ అధికారుల దాడులు

మంగళగిరి, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మంగళగిరిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ శాఖ అధికారులు మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. 34మంది అధికారులు 102మంది సిబ్బందితో 34 బృందాలుగా విడిపోయి ఆత్మకూరు, చినకాకాని, చినవడ్లపూడి, కాజ, కొత్తపాలెం, నూతక్కి, పెదవడ్లపూడి ప్రాంతాల్లో విద్యుత్ సర్వీసులను తనిఖీ చేశారు. మొత్తం 2,641 సర్వీసులను తనిఖీచేసి, విద్యుత్ చౌర్యానికి పాల్పడిన 33 సర్వీసులకు రూ.4.37లక్షల అపరాధ రుసుం విధించినట్లు సీఆర్డీఏ పర్యవేక్షక ఇంజనీరు ఎం.శ్రీనివాసరావు తెలిపారు.

తాగు నీటి సరఫరాకు అంతరాయం

తుళ్లూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) రెండు రోజులు పాటు తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని తుళ్లూరు పంచాయతీ కార్యదర్శి రమణ పేర్కొన్నారు. రాజధాని నిర్మాణ పనులలో భాగంగా రాయపూడి కృష్ణా నది నుండి వచ్చే తాగు నీటి పైపులైన్ పగలటం వల్ల సరఫరాలో అంతరాయం ఏర్పడిందని తెలిపారు.

పెండింగ్ జీతాలను జమ చేయాలని

పారిశుధ్య కార్మికుల నిరసన

తుళ్లూరు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని పారిశుధ్య కార్మికుల గౌరవాధ్యక్షుడు ఎం.రవి పేర్కొన్నారు. జీతాలు చెల్లింపులో ప్రతిసారీ జాప్యం జరుగుతోందన్నారు. మంగళవారంతో నిరసన రెండో రోజుకి చేరింది. రెండు నెలల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని కోరుతూ ఆందోళన బాట పట్టారు. రాజధాని పారిశుధ్య కార్మికుల సమస్యల పట్ల అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. తుళ్లూరులో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం కార్యదర్శి కుంభ గోపిరాజు, నాయకులు లేళ్ల సుఖవేణి, ఎన్ వీర్లంకమ్మ, వి బుజ్జి, మేకల మేరీ రజిని, జెట్టి లక్ష్మీ తిరుపతమ్మ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను ఆప్కాస్ నుంచి తొలగించ వద్దు

తాడేపల్లి (కుంచనపల్లి), సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికులను ఆప్కాస్ నుంచి తొలగించడం ఆపాలని సీఐటీయూ నేత దొంతిరెడ్డి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కుంచనపల్లి పారిశుధ్య కార్మికుల విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చేసిన ఒప్పందం ప్రకారమే కార్మికులను ఆప్కాస్ నుంచి తొలగించకుండా కొనసాగించాలన్నారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతన చట్ట ప్రకారం రూ.26వేలు పారిశుధ్య కార్మికులకు చెల్లించాలని సీఐటీయూ డిమాండ్ చేస్తుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి పల్లె కృష్ణ, కొక్కిలిగడ్డ ఝాన్సీరాణి, స్థానిక పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోవద్దు

దుగ్గిరాల, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సైబర్‌నేరగాళ్ళ వలలో పడి మోసపోవద్దని కేఎల్‌యూనిర్సిటీ జాతీయ సేవా సంస్థ వలంటీర్లు తుమ్మపూడిలో ఇంటింటికీ తిరిగి సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఫోన్‌లలో వచ్చే తెలియని వెబ్‌సైట్లను క్లిక్ చేయవద్దని, యువతులు డీపీలో తమ ఫోటోలకు బదులుగా సీనరీలు, ఇతర చిహ్నాలను పెట్టుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రొఫెసర్ డాక్టర్ డీ. సురేంద్ర, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ పి. సురేష్, వలంటీర్లు పాల్గొన్నారు.



కళాకారులకు నివాళి

తెనాలి అర్బన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సమాజంలో చైతన్యం తెచ్చేందుకు కళాకారులు సుంకర సత్యనారాయణ, వాసిరెడ్డి భాస్కరరావు, నార్ల చిరంజీవి కృషి చేశారని, సాహిత్యవేత్త లక్క రాజు లక్ష్మణరావు అన్నారు. గాంధీనగర్‌లోని ఇస్కఫ్ కార్యాలయంలో కళాకారుల సంస్మరణ సభల్లో భాగంగా ముగ్గురు కళాకారులకు నివాళులర్పించారు. కమ్యూనిస్టు పత్రికలకు రచనలు అందించారని, వేలాది కళారూపాలను ప్రదర్శించారన్నారు. మా భూమి, ముందడుగు వంటి నాటకాలు ప్రజలను ఆలోచింపజేశాయని, రాష్ట్రపతి అవార్డులు సైతం తెచ్చిపెట్టాయన్నారు. కార్యక్రమంలో నాగమణి, బాలస్వామి, బొల్లిముంత కృష్ణ, బెల్లంకొండ వెంకట్, బదిరీనాథ్ పాల్గొన్నారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు


ఇంటింటి సర్వే చేస్తున్న ప్రాథమిక వైద్య శాఖ సిబ్బంది

ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటి సర్వే

చేబ్రోలు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండలంలోని కొత్తరెడ్డి పాలెంలో గత వారం రోజులుగా వైరల్ జ్వరాలతో బాధపడుతున్న వారి సంఖ్య పెరగటంతో ప్రాథమిక వైద్య శాఖ సిబ్బందితో పాటు మలేరియా సబ్ యూనిట్ అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించారు. గ్రామంలో జ్వరాలతో బాధపడుతున్న వారి వివరాలతో పాటు అనుమానిత లక్షణాలున్న వారికి రక్త పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు చేశారు. వైరల్ జ్వరం లక్షణాలు ఉన్న వారిని హెల్త్‌వెల్నెస్ సెంటర్‌లో జరుగుతున్న చంద్రన్న సంచార కేంద్రం వద్దకు వైద్య పరీక్షల నిమిత్తం పంపించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది, మలేరియా సబ్ యూనిట్ అధికారి నరేంద్రతో పాటు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యాధికారులు ఊర్మిళ, శైలజ మాట్లాడుతూ ఇప్పటివరకు వచ్చిన కేసులు అన్నీ సహజంగా వాతావరణంలో వచ్చిన మార్పుల వలన వచ్చినవే అని మరే రకమైన అంటువ్యాధులుగా గుర్తించలేదని వెల్లడించారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పద్మావతి

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

● ఎంపీపీ భీమవరపు పద్మావతి

కొల్లిపర, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో 15 ఆర్థిక సంఘం నిధులతో ప్రారంభించిన అభివృద్ధిపనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఎంపీపీ భీమవరపు పద్మావతి అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. తొలుత ప్రభుత్వ అధికారులతో శాఖల వారిగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఎంపీడీవో విజయలక్ష్మి మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా డొంక రోడ్ల అభివృద్ధికి రూ 3కోట్లలను ప్రతిపాదనలు పంపించనున్నట్లు తెలియజేశారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు, తహసీల్దార్ సిద్ధార్థ, పరిపాలనాధికారి ప్రతాప్‌రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో భార్గవ్, ఏవో శ్రీనివాస రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసమూర్తి, వివిధ శాఖాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గర్భిణులు సరైన పోషకాహారం తీసుకోవాలి

● యూపీహెచ్‌సీ వైద్యాధికారి సుభాష్ రమాదేవి

తెనాలి క్రైం, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తల్లీ, బిడ్డ ఆరోగ్యవంతమైన ఎదుగుదల కోసం గర్భిణులు సరైన పోషకాహారం తీసుకోవాలని గంగానమ్మపేట యూపీహెచ్‌సీ వైద్యాధికారి డి.సుభాష్ రమాదేవి తెలిపారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు పోషక విలువలు గల ఆహార పదార్థాలపై అవగాహన కల్పించారు. రక్తహీనత ఉన్న గర్భిణులు తీసుకోవాల్సిన ఆహారం గురించి వివరించి అవసరమైన మేర ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణులు పోషక ఆహార విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని ఆరోగ్యంపై అశ్రద్ధ చేస్తే పుట్టే బిడ్డలపై ఆ ప్రభావం ఉంటుందన్నారు. గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పు జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో హస్పటల్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.


గర్భిణులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రమాదేవి


బోనస్ పంపిణీ చేస్తున్న చంద్రమోహన్, సర్పంచ్ రాకేష్

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

తెనాలి అర్బన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రూరల్ మండలం గుడివాడలో పాల ఉత్పత్తిదారులకు రూ.1.69 లక్షలు బోనస్ పంపిణీ చేశారు. పాల సొసైటీలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో సొసైటీకి పాలు సరఫరా చేసిన 99మంది రైతులకు ఈ బోనస్ అందజేశారు. 4శాతం సంగం డెయిరీ, 2శాతం పాల సొసైటీ బోనస్ కేటాయించింది. పాల సొసైటీ అధ్యక్షుడు బొద్దులూరు సుబ్బారావు మాట్లాడుతూ, సంగం డెయిరీ సహకారంతో పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతుందన్నారు. గత ప్రభుత్వం డెయిరీని దెబ్బతీయాలని చూసినా చైర్మన్ నరేంద్రకుమార్ ధైర్యంగా నిలబడ్డారని చెప్పారు. సహకార సొసైటీ చైర్మన్ కావూరి చంద్రమోహన్, సర్పంచ్ రాకేష్, మేనేజర్ శ్రీకాంత్, సందీప్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

రైతులను కష్టాలపాలు చేస్తున్న ప్రభుత్వం

● పంట కోసం యూరియా ఇవ్వలేరా
● అన్నదాత పోరులో వైసీపీ నేతలు

తెనాలి అర్బన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం రైతులను కష్టాల పాలు చేస్తుందని పండించిన పంటకు కనీసం యూరియా కూడా అందించలేరా అంటూ మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ విమర్శించారు. వైసీపీ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహించారు. దేవీచౌక్ నుండి వైసీపీ నేతలు ఎడ్ల బండిపై వారిని అనుసరిస్తూ కార్యకర్తలు, అభిమానులు, రైతులు ప్రదర్శనగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయంలోకి వెళ్ళకుండా రహదారిపై ఏర్పాటు చేసిన బారికేడ్లను పోలీసులు వారిస్తున్నా వారిని నెట్టుకుని పోయారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల కోసం పోరాటం చేస్తామని, ప్రతి రైతుకు అవసరమైనంత యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పొన్నూరు వైసీపీ కన్వీనర్ అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ, పంటకు ఎరువు వేసేందుకు రైతులు యూరియా దొరకక వచ్చిన ఒకటి రెండు బస్తాల కోసం క్యూ లైన్లలో గంటల తరబడి వేచి ఉండాల్సి రావడం దురదృష్టకరమన్నారు. యాంకర్ శ్యామల మాట్లాడుతూ వ్యవసాయం బాగుండాలంటే మళ్లీ జగన్ ప్రభుత్వం రావాలన్నారు. లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ, యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం సమస్యే లేదన్నట్లుగా వ్యవహరిస్తుందని మండి పడ్డారు. తహసీల్దార్ కెవి గోపాలకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే శివకుమార్, అప్పిరెడ్డి, మురళీకృష్ణ

రైతులు లేకుండానే అన్నదాత పోరు

టీడీపీ నేతల ఎద్దేవా

తెనాలి అర్బన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): వైసీపీ చేపట్టిన అన్నదాత పోరులో రైతులు ఎవరూ లేరని టీడీపీ నాయకులు ఎద్దేవా చేశారు. టీడీపీ కార్యాలయంలో మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ, ఏదో ఒక పేరుతో ప్రజల్లోకి రావాలనే ఆలోచనతో కార్యక్రమాన్ని నిర్వహించారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం బటన్ నొక్కడం, ప్రజాధనం దోచుకోవడం తప్ప మరో అంశం ఐదేళ్లలో పట్టించుకుందో లేదో ఒక్కసారి పునరాలోచించుకోవాలని హితవు పలికారు. ఐదేళ్ల పాలనలో అరాచకం, విధ్వంసం, అవినీతి అందరికి తెలిసిందేనని, రైతుల కోసం పోరు చేస్తామంటే నమ్మేవారు ఎవరూ లేరని దుయ్యబట్టారు. ప్రభుత్వం యూరియాను తెప్పించి రైతులకు అందిస్తున్నప్పటికీ వైసీపీ నాయకులు రాజకీయం చేయడం కోసమే పోరు కార్యక్రమాన్ని నిర్వహించారని ఆరోపించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు ఖుద్దూస్, కేసన కోటేశ్వరరావు, ఈదర పూర్ణచంద్, దేవినేని సురేష్, మంగమూరి హరిప్రసాద్, జొన్నాదుల మహేష్, ప్రసాద్, పోతురాజు, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

కోర్టు ఆదేశాలతో అక్రమ నిర్మాణం తొలగింపు

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మన్నవ గ్రామంలో హైకోర్టు ఆదేశాల మేరకు మంగళవారం ప్రభుత్వ శాఖల అధికారులు ఆక్రమణ చేసి నిర్మించిన ఇంటిని కూల్చివేత చేపట్టారు. పోలీస్, పంచాయతీరాజ్, రెవెన్యూ అధికారులు కథనం ప్రకారం మండల పరిధిలోని మన్నవ గ్రామంలో మల్లెల లీలావతి అనే మహిళ గ్రామంలో పేద ప్రజలకు ప్రభుత్వం పంపిణీ చేసిన నివేశన స్థలాలకు వెళ్లే రహదారిని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టిందని ఆరోపణలు ఉన్నాయి. 2019లో 3.43 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించి 125 మంది పేదలకు సెంటున్నర చొప్పున నివేశన స్థలాలను పంపిణీ చేసింది. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. 2021వ సంవత్సరంలో మల్లెల లీలావతి అనే మహిళ తాను ప్రభుత్వానికి 49 సెంట్లు భూమిని విక్రయించానని మిగిలిన మూడు సెంట్ల భూమి తనదని పేర్కొంటూ గృహ నిర్మాణం చేపట్టింది. అయితే ఈ గృహ నిర్మాణం సరిగ్గా నివేశన స్థలాలకు ప్రవేశించే ప్రధాన మార్గం మూసివేస్తూ చేపట్టింది. దీనిపై లబ్ధిదారులు తమకు రహదారి లేకుండా పోయిందని, నివేశన స్థలాల్లోకి ప్రవేశించే మార్గం చూపాలని, లీలావతి అనే మహిళ మురుగు నీటి శాఖ స్థలం, రహదారిని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టిందని ఆరోపిస్తూ న్యాయస్థానాలను ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన కోర్టులు లీలావతి ఇంటి నిర్మాణం అక్రమమని గుర్తిస్తూ చర్యలు తీసుకోవాలని 2023లోనే మండల పరిషత్ అధికారులను కోర్టు ఆదేశించింది. అయితే అప్పటి అధికార పార్టీ నేతల అండదండలతో గృహం తొలగింపు కార్యక్రమం వాయిదా పడుతూ వచ్చింది. ఇటీవల లబ్ధిదారులు హైకోర్టు తీర్పును అధికారులు అమలు చేయడం లేదని కోర్టుధిక్కరణకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ హైకోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు ఆదేశాల మేరకు తొలగింపు కార్యక్రమంను మంగళవారం అధికారుల పర్యవేక్షణ మధ్య నిర్వహించారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్బన్, రూరల్ పోలీసులు రెవెన్యూ, మండల పరిషత్, మురుగు నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఆక్రమణ చేపట్టిన గృహాన్ని జేసీబీ సాయంతో తొలగించే పనులు ప్రారంభించారు.


మన్నవలో హైకోర్టు ఆదేశాలతో తొలగిస్తున్న ఇల్లు

యూరియా అధిక వినియోగంతో పంటకు నష్టం

● లాం ఫామ్ డాట్ సెంటర్ కోఆర్డినేటర్ వినోద్

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మోతాదు కన్నా అధికంగా యూరియా వినియోగిస్తే పంటలకు చీడపీడల ఉధృతి పెరిగి నష్టం వాటిల్లుతుందని లాం ఫామ్ డాట్ సెంటర్ కోఆర్డినేటర్ ఏ వినోద్ అన్నారు. మండల పరిధిలోని చింతలపూడి, కసుకర్రు గ్రామాల్లో మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. డాట్ సెంటర్ కో ఆర్డినేటర్ వినోద్ హాజరై మాట్లాడుతూ బీపీటీ 5204 వరిలో పురుగులు, తెగుళ్ల ఉధృతి అధికంగా ఉంటుందని తెలిపారు. ప్రత్యామ్నాయంగా బీపీటీ 2784 కొత్త వరి వంగడం అదే పంట కాలంలో కోతలకు వచ్చే రకం ఉందని తెలిపారు. ఈ రకం తుఫానులకు పడిపోదని తెలిపారు. ప్రస్తుతం రైతులు వరిలో యూరియా మూడు నుంచి నాలుగు బస్తాలు వినియోగిస్తున్నారని రెండు బస్తాలు సరిపోతుందని తెలిపారు. యూరియా అధిక వినియోగం వలన పురుగు, దోమ ఉధృతి ఎక్కువై పంటకు నష్టం కలుగుతుందని వివరించారు. పొటాష్ ఎరువులు ఎకరాకు 12 కిలోలు వేయాలన్నారు. ఏవో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అన్ని రైతు సేవా కేంద్రాలకు యూరియా సరఫరా కానున్నట్లు చెప్పారు. అలాగే సొసైటీలకు కూడా రోజు మార్చి రోజు యూరియాను సరఫరా చేయనున్నట్లు వివరించారు. రైతుల అవసరాలకు మాత్రమే యూరియా వినియోగించాలని, అక్రమంగా నిల్వ చేసే వారిపై క్రిమినల్ కేసులు పెట్టనున్నట్లు హెచ్చరించారు. ప్రైవేటు డీలర్లు కూడా యూరియా, డీఏపీ ఎరువులను అందిస్తామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. రైతులకు సరిపడా యూరియా నిల్వలు మార్క్‌ఫెడ్ వద్ద ఉన్నాయని సకాలంలో యూరియా సప్లై చేయనున్నట్లు చెప్పారు. ప్రైవేటు డీలర్లు సహకార సంఘాల నిర్వాహకులు యూరియా నిల్వలపై ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని లేదంటే అధికంగా యూరియా ఉన్నట్లు సమాచారం ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో విస్తరణ అధికారి ఐ శ్రీకాంత్, సహాయకులు వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.


వరి పైరును పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

రైతులకు అందుబాటులో యూరియా

● మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి

కొల్లిపర, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రైతులకు అందుబాటులో యూరియా ఉందని మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పిడపర్రులో వ్యవసాయాధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు ఖరీఫ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మండలంలోని రైతులకు ఇప్పటి వరకు 113 టన్నుల యూరియా అందించామన్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు యూరియా స్టాక్ ఇండెంట్‌ను పెట్టడం జరిగిందన్నారు. రైతులు ఎవరూ కూడా ఎరువులు లేవని ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. అదేవిధంగా ప్రతి రైతు సేవా కేంద్రంలో కూడా ఎరువులను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలియజేశారు.


పిడపర్రులో యూరియాను అందజేస్తున్న వ్యవసాయాధికారులు

విషజ్వరాలపై గ్రామాల్లో ఇంటింటి సర్వే

'ఆంధ్రజ్యోతి'కి స్పందన


కొల్లిపరలో విషజ్వరాలపై ఇంటింటికి సర్వే నిర్వహిస్తున్న ఆరోగ్య సిబ్బంది

కొల్లిపర, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి) మండలంలోని గ్రామాల్లో విజృంభిస్తున్న వివిధ రకాల జ్వరాలపై మండలంలోని గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నట్లు సోమవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురించడంతో మున్నంగి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది స్పందించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం కొల్లిపర మండలంలోని గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి సర్వే ప్రారంభించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి సీహ, ఎంపీహెచ్ఈవో నాగరాజు, ఏఎన్ఎం లక్ష్మి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో వీఆర్వోల నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

● తహసీల్దార్ జియావుల్ హక్

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): వీఆర్వోలు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని తహసీల్దార్ జియావుల్‌హక్ హెచ్చరించారు. పొన్నూరు తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం వీఆర్వోలతో సమీక్ష సమావేశం జరిగింది. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, అన్నదాత సుఖీభవ కార్డులు, కౌలు రైతు రుణ అర్హత కార్డులు తదితర ప్రభుత్వ కార్యక్రమాల దరఖాస్తుల మంజూరు గురించి ఆరాతీశారు. అలాగే కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు సకాలంలో ప్రజలకు అందజేయాలని సూచించారు. గ్రామాల వారీగా పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో తనిఖీచేసి వీఆర్వోలతో సమీక్ష నిర్వహించారు. దరఖాస్తుల పెండింగ్ అధికంగా ఉన్న వీఆర్వోలు తక్షణమే దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో పురోగతి తక్కువగా ఉంటే వీఆర్వోలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ ఆలేటి మాధవి, ఆర్ఐ రామారావు, తదితర అధికారులు పాల్గొన్నారు.

రేపు చేబ్రోలు పరిధిలో నీటి సరఫరా నిలిపివేత

చేబ్రోలు, సెప్టెంబరు 9 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు గ్రామ పరిధిలో బుధవారం ఆర్ఎస్ఎఫ్ ఫిల్టర్ శుభ్రపరిచే పనుల కారణంగా నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. పనులు పూర్తియిన వెంటనే నీటి సరఫరా పునరుద్ధరిస్తామన్నారు.